ప్రజాశక్తి
మంగళవారం 5 సెప్టెంబరు 2023
5
శ్రీకాకుళం

ఓ వైపు వేధింపులు... మరోవైపు సన్మానాలా?

శ్రీకాకుళం అర్బన్ : ఉపాధ్యాయులకు జీతాలివ్వకుండా వేధిస్తూ, మరోపక్క ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులకు సన్మానాలు చేయడమేంటని ఎపి ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చౌదరి రవీంద్ర, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.అప్పారావు, ఎస్.కిషోర్‌కుమార్ ప్రశ్నించారు. ఈ మేరకు వేరొక ప్రకటనలు విడుదల చేశారు. బదిలీలు, ఉద్యోగోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు మూడు నెలలుగా ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని విమర్శించారు. క్యాడర్ స్ట్రెంత్ అప్డేషన్ పేరుతో మూడు నెలల నుంచి ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తున్నదని విమర్శించారు. ఉపాధ్యాయులను ఏదో ఒక రకంగా వేధించడం ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందిన తరుణంలో క్యాడర్ స్ట్రెంత్‌ను అప్‌డేట్ చేయడానికి మూడు నెలలకు పైగా సమయం తీసుకోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

కేంద్ర, రాష్ట్ర విధానాలపై కన్నెర్ర

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై సిపిఎం శ్రేణులు కన్నెర్ర చేశాయి. ధరల పెంపు, నిరుద్యోగం, విద్యుత్తు ఛార్జీల భారం తదితర అంశాలపై సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా సోమవారం తహశీల్దార్, మున్సిపల్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టాయి. మోడీ, జగన్ వైఫల్యాలను ఎండగట్టాయి. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతూ మోడీ.. జనం నడ్డివిరుస్తున్నారని మండిపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రూపాల్లో విద్యుత్తు ఛార్జీలను పెంచి జనంపై భారం మోపుతోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రజలపై పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని, ధరలను అదపు చేయలేని మోడీ వెంటనే గద్దె దిగాలని, పెంచిన విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని పెద్ద పెట్టున నినాదాలు మిన్నంటాయి.

- జిల్లా వ్యాప్తంగా సిపిఎం నిరసనల హోరు
- ధరలను అదుపు చేయడంలో మోడీ, జగన్ విఫలం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తులసీదాస్

ప్రజాశక్తి- జిల్లా విలేకరుల యంత్రాంగం

నిత్యవసర ధరలు విపరీతంగ పెరుగుతున్నా వాటిని అదుపు చేయడంలో మోడీ, జగన్ విఫలమయ్యారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాస్ అన్నారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాలం వరకు టామాట ధరలు విపరీతంగా పెరిగితే... ప్రస్తుతం ఉల్లి ధరలు పెరుగుతున్నాయని చెప్పారు. వంట నూనెలు, పెట్రోల్, డీజిల్ ధరలు అడ్డుఅదుపూ లేకుండా పెరుగుతున్నాయన్నారు. వంట గ్యాస్ ధర రూ.200లు తగ్గించామని బిజెపి ప్రభుత్వం చెప్తోందని, బిజెపి అధికారంలోకి వచ్చినప్పుడు గ్యాస్ ధర రూ.400లు ఉండేదని గుర్తుచేశారు. ప్రజలపై ఇంకా రూ.600 భారం కొనసాగుతోందని చెప్పారు. వంట గ్యాస్‌ను రూ.400కే ఇవ్వాలని, పేద కుటుంబాలకు ఏడాదికి ఆరు సిలిండర్లను ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలను మోడీ పెంచుతుంటే రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుతోందని విమర్శించారు. ట్రూ అఫ్, ప్యూయల్ పర్చేజ్ సర్దుబాటు పేర్లతో యూనిట్ విద్యుత్‌కు రూ.1.20 పైసలు నుంచి రూ.1.40 పైసల వరకు వసూలు చేస్తోందని చెప్పారు. మోడీ, జగన్‌కు వ్యతిరేకంగా సాగిస్తున్న ఆందోళనలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. నగర కమిటీ కన్వీనర్ టి.తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి, ఎ.సత్యనారాయణ, ఎం.గోవర్ధన్, ఎం.ఆదినారాయణమూర్తి, ఎల్.మహేష్, జానకమ్మ, ఎ.లక్ష్మి, అసిరినాయుడు, ఎల్.రాజు, జి.రమణ, సావిత్రమ్మ, పార్వతమ్మ, కాంతమ్మ, అప్పారావు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు పిలుపునిచ్చారు. ఎచ్చెర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.తేజేశ్వరరావు, టి.నందోడు, ఎన్.వి.రమణ, పి.దుర్గాప్రసాద్, డి.బంగార్రాజు, టి.రామారావు, వై గోపాలుడు, ఎల్.అశోక్, కె.అప్పన్న, పి.కవిలేశ్వరరావు, సీతారాం పాల్గొన్నారు.

గార తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గంగరాపు సింహాచలం, కె.చంటి, కె.అప్పారావు, సిర్ల శ్రీరాములు, పెయ్యల రామారావు, ఆదిలక్ష్మి, బర్రి అప్పలనర్సమ్మ, లక్ష్మణరావు, రాజారావు పాల్గొన్నారు.

రణస్థలం తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సిపిఎం నాయకులు వెలమల రమణ, సిహెచ్.అమ్మన్నాయుడు ధర్నా చేపట్టారు. అనంతరం తహశీల్దార్ ఎస్.కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కె.గురునాయుడు, డి.మహాలక్ష్మినాయుడు, ఎం.నర్సింహులు, బి.అసిరప్పుడు, సిహెచ్.పాపారావు, ఇ.బంగారి, తవిటినాయుడు, రామారావు పాల్గొన్నారు.

మందస తహశీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.మోహనరావు, పి.దేవేంద్ర, టి.లక్ష్మీనారాయణ, సవర గురునాథ్, గణపతి, అప్పన్న, భీమారావు, కేశవరావు పాల్గొన్నారు.

కంచిలి తహశీల్దార్ వద్ద ధర్నా నిర్వహించిన తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు పిట్ట కృష్ణ, రాజు, లచ్చయ్య, రఘు, కప్పు గోపినాథ్ పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు మండలంలో నిర్వహించిన ధర్నాలో మండల కన్వీనర్ ఎన్.మోహనరావు, బి.ఆనందరావు, బి.రామకృష్ణ, బి.సుగుణవతి, ఎస్.సరోజనమ్మ, ఎన్.చంద్రయ్య, భైరాగి, ఈశ్వరమ్మ, పారమ్మ, డి.భాస్కరరావు, చింత దాలయ్య, హేమంత, యశోదమ్మ పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ బి.అప్పలస్వామికి వినతిపత్రం అందించారు.

టెక్కలిలో నిర్వహించిన ధర్నాలో సిపిఎం నాయకులు నంభూరు షణ్ముఖరావు, కొల్లి యల్లయ్య, అప్పారావు, రమేష్, పోలయ్య, డేనియల్, నాగభూషణరావు, వేణుగోపాల్, బి.వాసు, డి.నేలవేణి, ముత్యాలమ్మ, తలాబి, సుహాసిని, వనజాక్షి, గంగులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ ప్రవల్లికాప్రియకు వినతిపత్రం అందించారు.

లావేరులో నిర్వహించిన ధర్నాలో సిపిఎం నాయకులు ఎన్.వి.రమణ, ఎం.గౌరీశంకర్, పి.దుర్గాప్రసాద్, పి.శ్రీనుబాబు, ఎం.అశోక్, ఎల్.నాగరాజు కె.రామోజీరావు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

మెళియాపుట్టిలో చేపట్టిన ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ నాయకులు పోలాకి ప్రసాదరావు జెన్ని రామకృష్ణ, పి.బాలరాజు, దామోదరర, నిరంజన్, గణేష్, భాస్కరరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ పి.సరోజనికి వినతిపత్రం అందజేశారు.

బూర్జ తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.నాగమణి, కె.అప్పలనాయుడు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

సోంపేటలో నిర్వహించిన ధర్నాలో పార్టీ నాయకులు సంగారు లక్ష్మీనారయణ, టి.పాపారావు, పి.సింహాచలం, దున్న యామయ్య, కె.నిర్మల, వై.గోపిక, కె.మోహిని, జి.రామారావు, సుధీర్‌కుమార్, శివ, దుర్యోధన, ఈశ్వరరావు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న తులసీదాస్

కొత్తూరులో నిర్వహించిన ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్, నిమ్మక అప్పన్న, టి.తెల్లన్న, రామయ్య, సురేష్, దుర్గారావు పాల్గొన్నారు.

నందిగాంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం డిటి భాగ్యలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పి.సాంబమూర్తి, ఎం.దాలయ్య పాల్గొన్నారు.

పలాసలో చేపట్టిన ధర్నాలో నాయకులు ఎన్.గణపతి, వి.కృష్ణారావు, ఎస్.ఢిల్లేశ్వరి, ఎం.లావణ్య, పద్మ, వి.రజిని, జి.జ్యోతి, పార్వతి, భగవతి, జ్యోతిమహంతి, లలిత, హేమలత, పి.మీనా, సబితాపండా, ఎల్.లక్ష్మి, స్వాతి పాల్గొన్నారు. అనంతరం ఎల్.మధుసూదనరావుకు వినతిపత్రం అందజేశారు.

విద్యుత్తు కోతలతో ఇబ్బందులు

- సర్వేలో తప్పలను సరిచేయాలని రైతులు వినతి
- స్పందనలో 170 వినతుల స్వీకరణ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా వ్యాప్తంగా వేళాపాలా లేకుండా విద్యుత్ కోతలు విదిస్తున్నారని, దీనివల్ల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పేర్కొన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందిస్తున్నామని చెపుతున్న అధికారులు ఇఎల్ఆర్ పేరుతో ఇష్టం వచ్చిన సమయాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని వివరించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో టిడిపి బిసి సెల్ అధ్యక్షులు కలగ జగదీష్‌తో కలిసి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో సైతం అప్రకటిత విద్యుత్ కోతల విధించడంతో దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మరో వైపు పెద్దఎత్తున విద్యుత్ బిల్లులు వసూలు చేస్తున్న ఇపిడిసిఎల్ అధికారులు పూర్తి స్థాయిలో విద్యుత్ సరఫరా అందించాలని కోరారు. అలాగే వంశధార నిర్వాసిత కాలనీ మోదుగువలస ప్రాంతంలో విద్యుత్ సరఫరా రోజుల తరబడి నిలిపి వేస్తున్నారని, నాలుగు రోజులుగా కుళాయిల్లో నీరు రావడం లేదని, దీంతో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నామని గ్రామానికి చెందిన పైల రామారావు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ఇటీవల జిల్లాలో నిర్వహించిన సమగ్ర సర్వేలో లోపాలు సరిదిద్దాలని మందస, లావేరు, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన 27 మంది రైతులు తమ ఫిర్యాదులను అందజేశారు. పాసుపుస్తకాల్లో పేర్లు సక్రమంగా నమోదు కాలేదని, ఆధార్ కార్డులు ఇచ్చినా సచివాలయ ఉద్యోగులు ఇష్టానుసారంగా పేర్లు నమోదు చేయడంతో సమగ్ర సర్వే లోపభూయిష్టంగా నమోదైందని కలెక్టర్‌కు వివరించారు. స్థానికంగా ఉన్న తహశీల్దార్లకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని విన్నవించుకున్నారు. జిల్లా వ్యాప్తంగా వ్యక్తిగత, సమాజిక సమస్యలపై 170 వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జెసి ఎం.నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఉప కలెక్టర్ జయదేవి, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సమస్యను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవి

వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదు

స్పందనలో వచ్చిన వినతులపై అలసత్వం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో ఫిర్యాదిదారుడు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్పందన అనంతరం అధికారులతో మాట్లాడారు. శాఖ వారీగా పెండింగ్ దరఖాస్తులతో పాటు ఒకే ఫిర్యాదు మళ్లీమళ్లీ నమోదు కావడానికి గల కారణాలు గుర్తించాలన్నారు. అలాగే ఫిర్యాదుదార్లకు ఇచ్చే సమాధానం అసంపూర్తిగా ఉండకూడదని, పూర్తి వివరాలతో సమాధానం ఇస్తే పరిష్కారం చూపిన వారవుతారని అన్నారు. జగనన్నకు చెబుదాం వెబ్‌సైట్, 1902 నంబరుకు వెళ్తున ఫిర్యాదులపైనా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ డిఎంహెచ్ఒ పద్మావతి, సమగ్ర శిక్షా ఎపిసి రోణంకి జయప్రకాష్, మెప్మా పీడీ కిరణ్‌కుమార్, డిఎస్ఒ వెంకటరమణ, డ్వామా పీడీ చిట్టిరాజు, ఉద్యానశాఖ ఎడి ప్రసాదరావు పాల్గొన్నారు.

టిడిపికి ఓటేస్తే సంక్షేమం ఉండదు

రెవెన్యూ మంత్రి ప్రసాదరావు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

ప్రతిపక్ష నాయకుల మాటలు విని జన్మభూమి కమిటీల పాలన కావాలంటే టిడిపికే ఓటు వేయాలని రెవన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్‌శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మండలంలోని వాండ్రాడలో రూ. 40 లక్షలలో నిర్మించిన సచివాలయ భవనాన్ని, చిన్నబమ్మిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.61.42 లక్షల నాడు-నేడు నిధులతో నిర్మించిన ఆదనపు భవనాలను, నిమ్మాడ కూడలిలో రూ.1.85 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం నిమ్మాడ పిహెచ్‌సి ఆవరణలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని మాట్లాడారు. మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో అధికారులు, ప్రజాప్రతినిధులు చుట్టూ ప్రదక్షణలు చేయాల్సిన అవసరం లేకుండా అర్హులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రతి పక్షనాయులు వారి సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం మీకు చెడుమాటలు చెబుతున్నారని అన్నారు. అవి విని మీరు టిడిపికి ఓటేస్తే మీకు సంక్షేమ పథకాలు కావాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ తిరిగాల్సి వస్తోందన్నారు. టిడిపి ప్రభుత్వ హయాంలో జిల్లాకు ఈ పని మేము చేశాము అని చెప్పుకొనే పని ఏదీ చేయలేకపోయారని విమర్శించారు. నాడు రాజశేఖరరెడ్డి, నేడు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ హయాంతో చెప్పుకోవడానికి చాలా ఉన్నాయన్నారు. సిఎం జగన్ భవిషత్ తరాల కోసం నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గానికి ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు చేసింది శూన్యమని అన్నారు. కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ మాట్లాడుతూ నిమ్మాడ ప్రజలు తమకు ఓటు వేయకపోయినా ఏ ఒక్కరికైనా సంక్షేమ పథకంలోనూ ఇబ్బందులు పెట్టలేదని అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి దువ్వాడ వాణి, ఎమ్మెల్సీ నత్తు రామారావు, మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ, వైసిపి నాయకులు అన్నెపు రామారావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి ధర్మాన

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM. I.P. 16/2023

Between: **Karanam Chinna Appala Naidu.** --Petitioner.

And: **Karanam Venkateswarlu and 15 Others** --Respondents.

To,

R-1. Karanam Venkateswarlu, S/o late Venu Gopala Rao, aged about 38 years, Hindu, P&K Solutions, Door No.109, Street No.H20, Nanubala Street, Palakonda Road, Srikakulam Town and district.

R-2. Maddila Aruna, W/o late Sankara Rao, aged about 48 years, Hindu, Household duties, resident of Door No.2-14, Rotary Nagar Veedhi, opposite to M.P.E.School, L.N.Peta Junction and Post, L.N.Peta Mandal, Srikakulam district, Pin-532 458.

R-3. Buri Ramu, S/o late Appala Swamy, aged about 55 years, Hindu, Cultivation, resident of Door No.3-28, R&R Colony, Thaimambapuram Village, Tulagam Post, L.N.Peta Mandal, Srikakulam District, Pin-532 458.

R-4. Buri Ramesh, S/o late Adinarayana, aged about 50 years, Hindu, Cultivation, resident of Door No.2-8, R&R Colony, Thaimambapuram Village, Tulagam Post, L.N.Peta Mandal, Srikakulam District, Pin-532 458.

R-5. Lukalapu Venkata Rao, S/o late Appala Swamy, aged about 75 years, Hindu, Cultivation, resident of Door No.3-61, Rotary Nagar Veedhi, opposite to M.P.E.School, L.N.Peta Junction and Post, L.N.Peta Mandal, Srikakulam district, Pin-532 458.

R-6. Kolla Sridevi, W/o Krishna Rao, aged about 40 years, Hindu, Household duties, resident of Door No.1-14, Donkala Badavanja Village, Chintala Badavanja Post, L.N.Peta Mandal, Srikakulam District, Pin-532 458.

R-7. Bennada Taviti Naidu, S/o late Tatayya, aged about 50 years, Hindu, Cultivation, resident of Door No.1-24, Kovilam Village, L.N.Peta Mandal and Post, Srikakulam District, Pin-532 458.

R-8. Gedela Janardhana Rao, S/o late Tatayya, aged about 37 yars, Hindu, Cultivation, resident of Door No.2-6, Donkala Badavanja Village, Chintala Badavanja Post, L.N.Peta Mandal, Srikakulam District, Pin-532 458.

R-9. Gedela Vasudeva Rao, S/o late Sreeramulu, aged about years, Hindu, Cultivation, resident of Door No.2-11, Donkala Badava Village, Chintala Badavanja Post, L.N.Peta Mandal, Srikakulam Distri Pin-532 458.

R-10. Gedela Ramappadu, S/o late Varahalu, aged about 70 years Hindu, Cultivation, resident of Door No.2-16, Donkala Badavanja Village, Chintala Badavanja Post, L.N.Peta Mandal, Srikakulam District, Pin-532 458.

R-11. Gedela Vykunta Rao, S/o late Appala Swamy, aged about 45 years, Hindu, Cultivation, resident of Door No.2-13, Donkala Badavanja Village, Chintala Badavanja Post, L.N.Peta Mandal, Srikakulam District, Pin-532 458.

R-12. Gedela Apparao, S/o late Varahalu, aged about 65 years, Hindu, Cultivation, resident of Door No.1-46, Donkala Badavanja Village, Chintala Badavanja Post, L..N.Peta Mandal, Srikakulam District, Pin-532 458.

R-13 Paraselli Rama Rao, S/o late Appalanarsi, aged about 55 years, Hindu, Cultivation, resident of Door No.1-16, Donkala Badavanja Village, Chintala Badavanja Post, L.N.Peta Mandal, Srikakulam District, Pin-532 458.

R-14. Penumajji Govinda Rao, S/o late Chinnayya, aged about 52 years, Hindu, Cultivation, resident of Door No.2-11, Rotary Nagar Veedhi, opposite to M.P.E.School, L.N.Peta Junction and Post, L.N.Peta Mandal, Srikakulam district, Pin-532 458.

R-15. Savirigapu Ammannamma, W/o late Ananda Rao, aged about 50 years, Hindu, Household duties, resident of Door No.2-2, Latchayyapeta Village, O.V.Peta Post, Burja Mandal, Srikakulam district.

R-16. Eedu Venkatappanna, S/o Dalayya, aged about 35 years, Hindu, Shepherd, resident of Door No.1-18, Basavarajupeta Village, L.N.Peta Peta Mandal and Post, Srikakulam District, Pin-532 458.

NOTICE

Take notice that the insolvency petition filed by the above named petitioner is posted for hearing at **10.30 AM., on 21-09-2023** before the Honourable Senior Civil Judge Court, Srikakulam, and if you wasn't to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause matter will be decided in your absence and expert.

KUNCHALA SIMHACHALAM
ADVOCATE,
SRIKAKULAM,
CELL: 9059808685.

ఉత్తమ ఉపాధ్యాయులు వీరే

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సెప్టెంబరు 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి 39 మందిని ప్రభుత్వం ఎంపిక చేసింది. మంగళవారం జిల్లాస్థాయిలో అంబేద్కర్ ఆడిటోరియం వేదికగా ఎంపికైన ఉపాధ్యాయులకు సత్కరించనున్నట్లు డిఇఒ కె.వెంకటేశ్వరరావు తెలిపారు.

ఉపాధ్యాయుని పేరు	స్కూల్	హోదా
పి.రేవతివల్లభరావు	గంగువాడ హైస్కూల్	హెచ్ఎం
ఎం.లక్ష్మణరావు	కొత్తకోట హైస్కూల్	హెచ్ఎం
బి.కుమారస్వామి	మున్సిపల్‌హైస్కూల్, చింతాడ	హెచ్ఎం
పి.శిరీష	తాళ్లవలస, మోడల్‌స్కూల్	ప్రిన్సిపాల్
డాక్టర్ అన్నా శామ్యూల్	మోడల్ స్కూల్	ప్రిన్సిపాల్
పి.రామ్‌కుమార్	భైరవానిపేట	పాఠశాల సహాయకులు (హిందీ)
నల్ల తారక రామారావు	పాతపట్నం	పాఠశాల సహాయకులు (జీవశాస్త్రం)
శశిభూషణగౌడ్	ఈదుపురం	పాఠశాల సహాయకులు (ఆంగ్లం)
ఎస్.భుజంగరావు	మెట్టూరు	పాఠశాల సహాయకులు (ఆంగ్లం)
ఎస్.ధర్మారావు	బలద	సాంఘిక శాస్త్రం
ఆర్.రామారావు	బెజ్జిపురం	పాఠశాల సహాయకులు (హిందీ)
జి.చిన్నారావు	నిమ్మాడ	ఆంగ్ల ఉపాధ్యాయులు
డి.సుబ్రహ్మణ్యం	జి.సిగడాం	ఆంగ్ల ఉపాధ్యాయులు
సిహెచ్.శ్రీనివాసరావు	ఎంహెచ్‌స్కూల్	తెలుగు ఉపాధ్యాయులు
డి.గోవిందరావు	గొల్లగండి	సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు
డి.పరమేశ్వరరావు	ఎకువూరు	ప్రైమరీ
ఎస్.లలిత	ఇసుకల పాలెం	ఎంపియు
ఐ.సంతోష్‌కుమార్	సుందరాపురం	హిందీ సహాయకులు
టి.యశోదమ్మ	బారువపేట	ఎంపిపి స్కూల్
వసంత రాజారావు	కళ్లేపల్లి	యుపిస్కూల్
సిహెచ్.సురేష్‌బాబు	గులివిందపేట	సెంకండరీ గ్రేడ్
పైడి శ్యామలరావు	తానెం	సెంకెండరీ గ్రేడ్
కె.సుహాన్‌చంద్	తోటవూరు	సెంకెండరీ గ్రేడ్
చంద్రశేఖర్ బెహరా	తర్లాకోట	సెకెండరీ గ్రేడ్
కె.భవనీశంకర్	హిరమండలం	సెకెండరీ గ్రేడ్
కింతలి చంద్రరావు	ధనుపురం	సెకెండరీ గ్రేడ్
జె.స్వప్న	ఎం.ఎస్.పల్లి	సెకెండరీ గ్రేడ్
ఎస్.గిరిబాబు	శ్రీకాకుళం	సెకెండరీగ్రేడ్
ఎస్.స్వర్ణకుమారి	పెదరావుపలి	సెకెండరీ గ్రేడ్
ఎస్.మాధవరావు	చౌర్లంగి	సెకెండరీ గ్రేడ్
డి.ఈశ్వరరావు	అల్లినగరం	వ్యాయామం
జి.ఎం.జ్యోతిరాణా	ఉర్లాం	వ్యాయామం
బి.శంకరరావు	పలాస	వ్యాయామం
బి.ఆదిశేషు	టెక్కలి (బాలికలు)	వ్యాయామం
మంత్రి వెంకటరాజు	పిజిటి	పాతపట్నం
రూబెన్ అరుణ్‌కుమార్	టిజిటి	లావేరు
మంగి రమాకుమారి	పిజిటి	లావేరు
బి.వి.సాయిరాం	కేశవరావుపేట	గణితం
బి.శ్రీకాంత్	పికెవానిపాలెం	యుపి స్కూల్

మౌలిక వసతుల కల్పనకు కృషి

స్పీకర్ తమ్మినేని సీతారాం

శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

గ్రామాల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు శాసన స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కలివరం పంచాయతీ పరిధిలోని పీర్ సాహెబ్ పేట, ముద్దాడ పేట గ్రామాలలో 62 లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ మంచినీటి కుళాయిల పంపిణీ కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. అనంతరం 68.71 లక్షల రూపాయల నిధులతో తమ్మయ్యపేట గ్రామం 61.75 లక్షల రూపాయలు నిధులతో కలివరం గ్రామంలో ఇంటింటికి మంచినీటి పంపిణీ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో జల జీవన్ మిషన్ ద్వారా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం పూర్తి చేసిన గ్రామాలకు కనీస వసతుల కల్పనకు 20 లక్షల రూపాయల చొప్పున కేటాయించామని అన్నారు. ఆ గ్రామ పరిధిలో చేపట్టిన పనులకు నిధులను వినియోగించి త్వరిత గతిన పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు, సర్పంచ్ టొంపల ఉమ, అధికారులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న కేంద్రం

డిసిసి అధ్యక్షులు సత్యవతి

ఆమదాలవలస : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలను ఎన్నికలకు ముందు మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు బొడ్డేపల్లి సత్యవతి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 2014లో కేంద్రంలో బిజెపి అధికారం చేపట్టిన దగ్గర నుంచి ప్రజా వ్యతిరేక విధానాలతో దేశం అల్లకల్లోలం అవుతోందని మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతూనే ఉన్నాయని, డీజిల్, పెట్రోల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయ,. ఇప్పుడు ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు ఉన్నందున కంటి తుడుపుగా 200 రూపాయల తగ్గించి గ్యాస్ బండపై తగ్గించ్చి కపట ప్రేమ చూపిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. మణిపూర్ లాంటి రాష్ట్రాల్లో అక్కడి ఖనిజ సంపదని దోచిపెట్టడం కోసం వారిలో వారికే గొడవలు వచ్చేటట్టు చేసి రాష్ట్రాన్ని అగ్నిగుండం చేశారని మండిపడ్డారు. పార్లమెంట్ లో మోడీ, షా అరాచకాలను ప్రశ్నిస్తున్నందున రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేశారని, అడిగిన వారిపై కేసులు పెట్టి దాడులు చేసి మానసికంగా కుంగదీసేట్లు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రెళ్ల సురేష్, జిల్లా కార్యదర్శి లక్కినేని నారాయణరావు, బసవ షణ్ముఖరావు, లక్కినేని సాయిరాం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సత్యవతి

'టిడిపితోనే మహిళాభివృద్ధి'

ప్రజాశక్తి- ఆమదాలవలస

టిడిపి ప్రకటించిన మేనిఫోస్టో, మహాశక్తి పథకాలతోనే మహిళల అభివృద్ధి సాధ్యమని జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్ అన్నారు. మండలంలోని రామచంద్రపురంలో మహాశక్తి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో చేతకాని వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉందని మండిపడ్డారు. శ్రీకాకుళం - ఆమదాలవలస రహదారిని నిర్మించుకోలేని నిస్సహాయ స్థితిలో ఈ ప్రభుత్వం ఉందన్నారు. అనంతరం టిడిపి మేనిఫోస్టో పోస్టర్లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, సనపల ఢిల్లేశ్వరరావు, ఎంపిటిసిలు అన్నెపు భాస్కరరావు, గొర్లె సూర్యం, సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, సనపల చెల్లంనాయుడు, ఇప్పిలి సత్యం, రమణమ్మ, సూర్యారావు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే చంద్రబాబుపై ఆరోపణలు

పొందూరు : సర్వేల్లో టిడిపికి అనుకూలంగా వస్తుండడంతో వైసిపిలో ఓటమి భయం పట్టుకుందని, అందుకే చంద్రబాబుపై వైసిపి నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లోని టిడిపి కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మద్యం, ఇసుక మైనింగ్‌ల్లో భారీ అవినీతిలో కూరుకుపోయిన సిఎం జగన్, నాయకులు... ఆ విషయం నుంచి దృష్టి మరల్చేందుకే చంద్రబాబు, లోకేష్‌లపైన విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో తప్పుడు దారిలో గెలవుడానికే బిఎల్ఒలపై ఒత్తిడి తీసుకువచ్చి ఓటర్ లిస్టుల్లో టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగింపునకు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈయనతో పాటు జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకరబాస్కర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు బాడన శేషగిరినాయుడు ఉన్నారు.

మాట్లాడుతున్న రవికుమార్

చదువు సాగేదెలా?

- వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత
- తాండవిస్తున్న అపరిశుభ్రత
- పది తరగతులకు ఐదు గదులే
- సమస్యల వలయంలో కవిటి పాఠశాల

ప్రజాశక్తి- కవిటి

గతమెంతో ఘనం.. వర్తమానం కడు దయనీయం అన్నట్టు సాగుతోంది కవిటి ఎంపియుపి పాఠశాల పరిస్థితి. గతంలో ఇదే పాఠశాలలో చదివిన ఎంతోమంది నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్నత కొలువులు సాధించగా, మరి కొంతమంది రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలను శాసిస్తున్నారు. కానీ, ప్రస్తుతం పరిస్థితి తారుమారైంది. ఓవైపు పాఠశాల పరిసరాలు అపరిశుభ్రతతో తాండవిస్తుంటే, మరోవైపు ఉన్న విద్యార్థులకు సరిపడే తరగతి గదులు లేక బోధన కుంటుపడుతోంది. దీనికి తోడు ఉపాధ్యాయుల కొరత విద్యార్థులకు శాపంగా మారుతోంది. వెరసి కవిటి ఎంపియుపి పాఠశాల విద్యార్థులు సమస్యల నడుమ చదువులు సాగిస్తున్నారు.

ముక్కు మూసుకోవాల్సిందే..

ముఖ్యంగా పాఠశాల పరిసరాలు అపరిశుభ్రతతో పూడిక పోవడంతో పాఠశాల తరగతి గదులకు దుర్వాసన వెదజల్లుతోంది. ఒకవైపు నాళాల నుంచి వచ్చే దుర్వాసన, మరోవైపు చేపల మార్కెట్‌కు ఆనించి తరగతి గది ఉండడంతో వచ్చే చెడు వాసన విద్యార్థులను అనారోగ్యానికి గురిచేస్తున్నాయి. దీంతో ఇటీవల కాలంలో పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారు.

పాఠశాలకు ఆనించి అపరిశుభ్రత

మరోవైపు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత విద్యార్థులకు శాపంగా మారుతోంది. సుమారు 250 మంది విద్యార్థులకు కేవలం ఆరుగురు ఉపాధ్యాయులే ఉండడం గమనార్హం. అందులో ఒడియా విద్యార్థులు 120 మంది ఉండగా వారికి కేవలం ఒకే ఒక్క ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. దీంతో బోధన కుంటుపడుతోంది.

ఇక ముఖ్యమైన సమస్య తరగతి గదులు. ఒడియా మాధ్యమంలో ఐదు తరగతులు, తెలుగు మాధ్యమంలో ఐదు తరగతులు పాఠశాలలో నిర్వహిస్తున్నారు. అయితే మొత్తం పది తరగతులకు కేవలం ఐదు గదుల్లోనే పాఠాలు బోధిస్తున్నారు. అందులో ఆఫీస్ కార్యకలాపాల కోసం ఓ గది కేటాయించినా తప్పనిసరి పరిస్థితుల్లో అందులోనూ పాఠాలు బోధిస్తున్నారు. అందులోనే ఓవైపు కోడిగుడ్లు, మరోవైపు పాఠశాల నిర్వహణ కార్యక్రమాలు, ఇంకో వైపు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. దీంతో గజిబిజి పరుగులు, రణగొణ ధ్వనుల మధ్య ఆ చిన్నారుల సాధన సాగుతోంది. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడం, తరగతి గదుల సంఖ్య తక్కువగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులూ దీంతో పూర్తిస్థాయిలో చదువు చెప్పలేకపోతున్నారు. దీని ప్రభావం వారి చదువుపై స్పష్టంగా కనిపిస్తోంది.

నిస్సహాయ స్థితిలో ఉపాధ్యాయులు

ఇటువంటి పరిస్థితుల్లో అటు సమస్యలు పరిష్కరించలేక ఇటు విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించలేక ఉపాధ్యాయులు నిస్సహాయ స్థితిలో ఉన్నారు. పూర్తిస్థాయిలో తరగతి గదులు లేకపోవడం, అవసరమైన మేరకు ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు న్యాయం చేయలేకపోతున్నామని లోలోపల మధనపడుతున్నారు.

ఐదు తరగతులకు పాఠాలు చెబుతున్న ఒడియా ఉపాధ్యాయురాలు

కొరవడుతున్న పర్యవేక్షణ

పాఠశాల ప్రస్తుత పరిస్థితికి అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఎంతో చరిత్ర కలిగిన కవిటి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఇటువంటి పరిస్థితికి దిగజారడం బాధాకరమని వారు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాల పరిసరాలతో పాటు సమీపంలో ఉన్న అపరిశుభ్రతను తొలగించి విద్యార్థుల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని కోరుతున్నారు. అలాగే నాణ్యమైన తరగతి గదుల్లో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చి, పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నియామకపత్రాలను అందుకున్న ఉద్యోగులు

కారుణ్య నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అనుకోని విపత్తులతో, అనారోగ్య కారణాలతో చనిపోయిన తోటి ఉద్యోగుల కుటుంబాలకు బాసటగా నిలిచేందుకు సకాలంలో కారుణ్య నియామకాల ద్వారా ఆ కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని, అందులో భాగంగానే సకాలంలో కారుణ్య నియామకాలు ఇస్తున్నామని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ఈ మేరకు జెడ్‌పిలో నలుగురికి కారుణ్య నియామక పత్రాలను అందజేశారు. జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తూ కోవిడ్‌తో, ఇతర కారణాలతో మృతి చెందిన 180 మంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు చేపట్టినట్లు తెలిపారు. ఆర్‌టిసి, సచివాలయాలు, ఇతర ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలను కల్పించినట్లు వివరించారు. కార్యక్రమంలో జెసి ఎం.నవీన్, ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్‌ఒ మురళీకృష్ణ, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్ పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం...

ఒడిశా రాష్ట్రం బాలాసోర్ వద్ద ఈ ఏడాది జూన్ 2న జరిగిన మూడు రైళ్ల ఢీకొన్న ఘటనలో ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు, క్షతగాత్రులకు రూ.12 లక్షల నష్టపరిహారాన్ని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అందజేశారు. నాటి రైలు ప్రమాదంలో సంతబొమ్మాళి మండలం జగన్నాథపురానికి చెందిన చోడిపల్లి గురుమూర్తి మృతి చెందగా, అదే మండలం ఎం.కొత్తూరుకు చెందిన కె.పూజ, పోలాకి మండలం కొత్తరేవుకు చెందిన తాయి అను గాయపడ్డాడు. మృతుడు గురుమూర్తి కుటుంబానికి రూ.పది లక్షలు గాయపడిన వారికి రూ.లక్ష చొప్పున పరిహారం చెక్కులను అందజేశారు. జెసి, ట్రైనీ కలెక్టర్, డిఆరఒ, కలెక్టరేట్ ఎఒ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్‌పి రాధిక

ఎస్‌పి స్పందనకు 39 అర్జీలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీసు స్పందన కార్యక్రమానికి 39 మంది ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులను ఎస్‌పి జి.ఆర్.రాధిక క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పిలు విఠలేశ్వరరావు, జె.తిప్పేస్వామి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదిదారులు తమ తమ అభ్యర్థనలను రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి ఫిర్యాదుదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ తగదాలు పది, పౌర సంబంధాలు 8, పాత పిర్యాదులు 7, చీటింగ్ 4, ఇతరులకు సంబంధించిన పది ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ అర్జీలను, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. టెలిఫోన్ ద్వారా సంబంధిత అధికారులకు ఫిర్యాదుదారుల వివరాలు, వారి సమస్యలను తెలియపరచారు. ఫిర్యాదిదారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం అందించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపైనా తనకు ఎప్పటికప్పుడు నివేదిక అందించాలని ఆదేశించారు.

రైతు వ్యతిరేక పాలకులకు బుద్ధి చెప్పాలి

ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఢిల్లీలో రైతు ఉద్యమం సందర్భంగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేయడం సరికాదని రైతు సంఘం (సిపిఐ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ అన్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన క్రాంతిభవన్‌లో సోమవారం విలేకరులతో మాట్లాడారు. గత నెల 24న ఢిల్లీలో నిర్వహించిన కిసాన్ సంయుక్త మోర్చా పిలుపులో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక చర్యలపై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. అక్టోబరు 3న బ్లాక్ డే నిర్వహించాలన్నారు. నవంబరు 26 నుంచి 28 వరకు రాష్ట్ర రాజధానుల్లో, గవర్నర్ కార్యాలయం వద్ద పగలు, రాత్రి మహాధర్నా చేపడుతున్నట్టు తెలిపారు. ఈ ధర్నాలో రైతులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో వంశధార, నాగావళి, మహేంద్ర తనయా, బాహుదా వంటి నదులు ఉన్నా.. పంటలకు

మాట్లాడుతున్న ప్రసాద్

కాలువ ద్వారా సాగునీరు అందించలేకపోతున్నారరని అన్నారు. వంశధార-నాగావళి అనుసంధానం పేరుకే తప్ప ఆయకట్టు రైతులకు ఆశించిన ప్రయోజనం లేదన్నారు. ఉద్దానం ప్రాంతంలో జీడి పంట గిట్టుబాటు ధర లేకపోవడం క్వింటకు రూ.వెయ్యి ప్రోత్సహకం ఇస్తామని చెప్పిన మంత్రి సిదిరి అప్పలరాజు మాట నిలబెట్టుకోలేకపోయారరని అన్నారు. సమావేశంలో సంఘం నాయకులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాధితుల నిరసన దీక్ష

శ్రీకాకుళం అర్బన్ : ఇచ్చాపురం మండలం ఈదుపురం దళితుల ఆస్తులు ధ్వంసంపై తప్పుడు నివేదికలు ఇచ్చిన అధికారులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ఎఐటియుసి జిల్లా పధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్ల గోపిలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాధిత మహిళ దోప ఎస్తేరుతో కలిసి సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. 1986లో ఎస్‌సి కోటా కింద పట్టాను ప్రభుత్వం మంజూరు చేయడంతో ఈ భూమిలో జీడి, మామిడి, పనస, కొబ్బరి చెట్లను పెంచుతూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. జేమ్స్‌తో పాటు భార్య లక్ష్మీకాంతం, పెద్దకుమార్తె సుభద్ర మృతి చెందడంతో రెండో కుమార్తె దోప ఎస్తేరు ఆ భూమిపై సంపూర్ణ వారసత్వ హక్కులు కలిగి ఉందన్నారు. అయితే ఈ భూములను స్థానికంగా ఉన్న కొందరు పెద్దలు ఆక్రమించుకునేందుకు ప్రయత్నించి ఆస్తులను ధ్వంసం చేశారని అన్నారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే... తహశీల్దారుగా పనిచేసిన గురుప్రసాద్ కేసును నీరుగార్చేలా ధ్రువపత్రం ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల తక్షణమే అతనిపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎరవయ్య, డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పాల పోలారావు, చిట్టి సింహాచలం, పొన్నాడ జగ్గారావు, ఎఐటియుసి నాయకులు వై.వెంకటరావు, ఉప్పాడ రాజారావు, ఉప్పాడ సూర్యనారాయణ, చుక్క రాము, నాగుల తవుడు పాల్గొన్నారు.

కార్యకర్తలతో ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి- రణస్థలం

వైసిపికి వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు అండగా నిలిచేందుకు నాయకుల సారథ్యంలో గ్రామ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కార్యకర్తలతో ఎమ్మెల్యే కిరణ్ ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. మొదటి రోజు సోమవారం మండలంలోని నారువ గ్రామంలో కార్యకర్తలను నేరుగా వాళ్ళ గ్రామంలో కలిసి కష్ట సుఖాలను తెలుసుకునే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకి రెండు పంచాయతీల్లో విస్తత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారువా, మెంటాడ పంచాయతీలకు సంబంధించిన ఒక్కో కార్యకర్తను పేరుపేరునా పిలిచి సమస్యలు విని అక్కడికక్కడే పరిష్కరించేలా చొరవ తీసుకున్నారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ

శ్రీకాకుళం అర్బన్ : రాజకీయ, సామాజిక, ఆధ్యాత్మిక రంగాల్లో ప్రజలకు చేరువై చెరగని ముద్ర వేసుకున్న వ్యక్తి స్వర్గీయ అంధవరపు వరాహనరసింహం (వరం) అని గురజాడ విద్యాసంస్థల అధినేత జి.వి.స్వామినాయుడు కొనియాడారు. వరం జయంతిని పురస్కరించుకొని సోమవారం నగరంలోని వరం రెసిడెన్సీలో వాహన రంగంలో పని చేస్తున్న కార్మికులకు నూతన దుస్తులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్లు పడిశెట్టి జయంతి, అంధవరపు ప్రసాద్ అంధవరపు సంతోష్, జామి భీమశంకర్, నటుకుల మోహన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోటబొమ్మాళి : మండలంలోని జాతీయ రహదారి వాంద్రాడ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నర్సింగపల్లికి చెందిన నౌపడ గణపతి (55) మృతి చెందాడు. గణపతి తన ద్విచక్రవాహనంపై రోజూ చేపలు అమ్ముకొనేందుకు గ్రామాలకు వెళ్తుంటాడు. అందులో భాగంగా సోమవారం చేపలను అమ్ముకునేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. వాంద్రాడ వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి లారీ బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో గణపతి కిందపడిపోవడంతో తీవ్రంగా గాయపడి ఘటనాస్థలంలోనే మృత్యువాత పడ్డాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని శవపంచనామా నిర్వహించి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వాస్పత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. ఎస్ఐ షేక్‌మహ్మద్ అలీ కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య సూర్యం, కుమారుడు కొండలరావు, కుమార్తె యామిని ఉన్నారు. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

కొత్తూరు : ఒడిశా రాష్ట్రం నుంచి ఆంధ్రాకు అక్రమంగా 18 మద్యం బాటిళ్లను పొందూరు మండలం లైదాంకు చెందిన గొర్లె సాయికుమార్, ఇ.రాజులు బైక్ తరలిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులకు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలో మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని ఇద్దరినీ అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.గోవింద్ తెలిపారు.

గుండెపోటుతో విఆర్‌ఒ మృతి

కోటబొమ్మాళి: మండలంలోని చిన్నసాన పంచాయతీకి చెందిన విఆర్ఒ బోకర చిన్నారావు (50) సోమవారం గుండెపోటుతో మృతి చెందారు. ఇదే మండలం కిష్టుపురానికి చెందిన చిన్నారావు విధులకు హాజరైనందుకు ఇంటి వద్ద నుంచి బయలుదేరుతుండగా గుండెలో నొప్పిరావడంతో ఇంట్లో కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు స్థానిక 108కు సమాచారం ఇవ్వడంతో 108 సిబ్బంది వచ్చి పరిశీలించారు. అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. చిన్నారావుకు భార్య రత్నకుమారి, కుమార్తెలు అశ్విని, రూప కుమారుడు ఈశ్వరరావు ఉన్నారు. కాగా, ఇద్దరు కుమార్తెలకు వివాహం అయిందని, పెళ్లికి కుమారుడు ఉన్నాడని గ్రామస్తులు తెలిపారు.

జి-20 సమావేశంలో పాల్గొన్న బాలికలు

'పుర' పాఠశాలలో జి-20 మాదిరి సమావేశం

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్థానిక పురపాలక బాలిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.పద్మావతి అధ్యక్షతన జి.20 మాదిరి సమావేశం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు వివిధ దేశాల అధ్యక్షతలుగా వ్యవహరించి జి 20 - 2023లో నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సమావేశానికి అవసరమైన సహాయ సహకారాలు అందించి కార్యక్రమాన్ని విజయంతం చేశారు..

సంక్షిప్త వార్తలు

కుళాయి పనులకు శంకుస్థాపన

ఇచ్ఛాపురం: మండలంలో కొలిగాం గ్రామ పంచాయతీలో ఇంటింటి కొళాయి పనులు వేగవంతంగా పూర్తి చెయ్యాలని ఎంపిపి బోర పుష్ప అధికారులకు సూచించారు. సోమవారం కొలిగాం గ్రామ పంచాయతీలో భూమి పూజ నిర్వహించారు. కొళాయి పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రతి ఇంటికీ నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సంతోష్ మండల్, మాజీ ఎంపీపీ కారింగ్ మోహన్ రావు, రంగాల కష్ణా రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతిలో మహిళల పాత్ర గొప్పది

టెక్కలి రూరల్ : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల మహిళా అభివద్ధి కమిటీ, కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా సోమవారం నిర్వహించిన 'భారతీయ విజ్ఞాన వైభవ అభివద్ధిలో మహిళల పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో బిఎస్అండ్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్.భాస్కరబాబు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆర్యభట్టు, వరాహ మిహురుడు, చాణుక్యుడు, పతంజలి వంటి మహర్షులతో పాటు అపాల, లోపాముద్ర, మైత్రేయి, ముద్గలిని, ఘోష, అవ్వయార్, మొల్ల వంటి మహిళా రత్నాలు సైతం గొప్ప తత్త్వవేత్తలుగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులోకళాశాల డైరెక్టర్, ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు, పలువురు హెచ్ఒడిలు, అధ్యాపక బందం డి.ప్రణయ, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సచివాలయ భవనం ప్రారంభం

కొత్తూరు : మండలంలోని మెట్టూరు-2 సచివాలయ భవనాన్ని రూ.40 లక్షలతో చేపట్టారు. ఈ భవనాన్ని సోమవారం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డిశాంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం మండలంలోని అడ్డంగి పంచాయతీ దిగువ మల్లెలుగుడాకు చెందిన సర్పంచ్ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈమె వెంట వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ. సూర్యనారాయణ, సర్పంచ్ పి.సాధుబాబు, వైసిపి నాయకులు ఉన్నారు.

బాధితులకు ఆర్థికసాయం

కవిటి : కవిటి మండలం నెలవంక గ్రామానికి చెందిన అగ్నిప్రమాద బాధితురాలు పీత బైరమ్మకు ఇచ్ఛాపురం యువకులు అండగా నిలిచారు. సోమవారం సాయంత్రం నెలవంక చేరుకున్న యువకులు బాధితురాలికి రూ.10 వేలు అందించగా, నెలవంక గ్రామానికి చెందిన వలంటీర్లు తమవంతుగా కొంత ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం గ్రామానికి చెందిన రాజు, బొండాడ మహేష్, శ్రీను రెడ్డి, హేమరాజు తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన ర్యాలీ

పలాస : నేత్రదానం చేయడం ద్వారా రెండు ప్రాణాలకు చూపునిస్తుందని ఆప్తాల్మిస్టు అసిస్టెంట్ గౌరీ అన్నారు. కాశీబుగ్గ శ్రీనివాస్ నగర్‌లో సోమవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యాన జాతీయ నేత్రదాన పక్షోత్సవాలను నిర్వహించారు. ముందుగా వార్డు వీధుల్లో నేత్ర దానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కువమంది కార్నియా అంధత్వంతో బాధపడుతున్నారని, అందులో ఎక్కువ శాతం చిన్నారులు, యువకులున్నారని చెప్పారు. ఎఎన్ం కౌసల్య, హెల్పర్ అసిస్టెంట్ సురేష్, స్వాతి, సచివాలయం ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన సర్పంచ్‌కు సన్మానం

బూర్జ : బూర్జ మండలంలోని పెద్దలంకాం పంచాయితీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కాగితపల్లి గోవిందరావును సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పిటిసి బెజ్జవరపు రామారావు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఓటు వేసి సర్పంచిగా గెలిపించారని, గ్రామాభివద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లూరు బలరాం నాయుడు, వైస్ ఎంపీపీ కే కష్ణ నాయుడు, స్థానిక సర్పంచ్ అనురాధ, భూరి శ్రీరామ్మూర్తి, ఎంపిటిసి రాజారావు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అభినందనలు

ఇచ్ఛాపురం: మండలంలోని మండపల్లి తోటవురు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి సుహాస్చంద్, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఈదుపురం ఆంగ్ల ఉపాధ్యాయులు శశిభూషణ్ గౌడ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. వీరికి ఇచ్ఛాపురం మండల విద్యాశాఖ అధికారి కురమాన అప్పారావు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.. మండలం నుంచి ఇద్దరు అధ్యాపకులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం హర్షణీయమని అన్నారు.

ఎంజిఆర్ పరామర్శ

కొత్తూరు : మండలంలోని కుంటిభద్రకు చెందిన జెడ్పిటిసి భాగ్యలక్ష్మి ప్రతినిధి త్రినాథరావు ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు, సామాజిక వేత్త మామిడి గోవిందరావు సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ముందుగా త్రినాథరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

జీడి కార్మికులపై తప్పుడు ఆరోపణలు సరికాదు

ప్రజాశక్తి- పలాస

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ లేబరు కాలనీలోని సాయిబాలాజీ జీడి పరిశ్రమ యజమాని పొట్నూరు బాలరాజు జీడి కార్మికులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వాటిని ఖండించాలని సీపిఐ ఎం.ఎల్ న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు, ఐఎఫ్ టియు నాయకులు జుత్తు వీరాస్వామిలు అన్నారు. సోమవారం విలేకరులతో వారు మాట్లాడుతూ జీడి పరిశ్రమలో పని చేస్తున్న 16 మంది కార్మికులు గత 18 నెలలుగా జీడిపప్పు దొంగతనం చేస్తున్నట్లు 10 లక్షల రూపాయల విలువైన జీడిపప్పు పోయిందని, జీడిపప్పు ఉత్పత్తిదారుల సంఘానికి ఫిర్యాదు చేయడం, ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.. సిసి కెమెరాలున్నాయి కదా దొంగతనం జరిగే సంఘటనలను రికార్డు చేస్తాయని, వాటిని చూడాలని యజమానిని కోరితే అవి పాడైపోయాయని సమాధానం ఇచ్చారని అన్నారు. జీడి యజమాని, జీడి కార్మికుల మధ్య విచారణ కమిటీ వేయకుండా మొత్తం జీడిపరిశ్రమలను బంద్ చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఆధారాలుంటే నిరూపించాలని, లేకుంటే యజమాని క్షమాపణ చెప్పాలని అన్నారు. కార్మికులపై వచ్చిన ఆరోపణలను విచారణ జరపాలని, కార్మిక శాఖాధికారులు జోక్యం చేసుకోవాలని, యాజమాన్యాలు సహనంతో వ్యవహరించాలే తప్ప సమస్యను జఠిలం చేయడం సరికాదని అన్నారు. సమావేశంలో పివోడబ్ల్యు అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ, అరుణోదయ జిల్లా కార్యదర్శి కె. సోమేశ్వరరావు, ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు బైరి కూర్మారావు, రట్టి భీమన్న, జీడి కార్మికులు రాజేశ్వరి, రమ్య, రమణలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాధవరావు

పేదలకు వైద్య విద్యను దూరం చేయొద్దు

శ్రీకాకుళం అర్బన్ : పేదలకు ఇప్పటివరకు సాధారణ విద్యకు దూరం చేస్తూ రేషనలేజేషన్ పేరుతో వేలాది పాఠశాలలు మూసివేసిన జగన్మోహనరెడ్డి ప్రభుత్వం... ఇప్పుడు పేదలకు అందించాల్సిన వైద్య విద్యను బహిరంగ మార్కెట్లో అమ్మకానికి పెట్టి రూ.కోట్లకు అమ్ముకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి ఆరోపించారు. నగరంలోని జెడ్‌పి కార్యాలయం ఆవరణలో టిడిపి నాయకులు ప్లకార్డులు చేతబట్టి సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రయివేటు వైద్య కళాశాలల్లో ఉన్న వ్యాపారాన్ని ప్రభుత్వ కళాశాలల్లో అనుమతించి అక్కడా సీట్లు అమ్ముకునేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దీనివల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య అందకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

విద్యా పథకాల్లో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు జరుగుతున్న అన్యాయంపై ప్రజలు నిలదీయాలన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు కలగ జగదీష్, నగర్ బిసి అధ్యక్షులు ఉంగటి రమణ, నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్, యుగంధర్, నగర ప్రధాన కార్యదర్శి చిట్టి భూషణం, ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ మాదిగ, జంగం సంగం సాధికార సభ్యులు విభూది సూరిబాబు, మాజీ సర్పంచ్ ప్రగడ మన్మథరావు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ దుకాణాలపై నిఘా

మాట్లాడుతున్న కమిషనర్ నాగేంద్రకుమార్

పలాస: ప్లాస్టిక్ దుకాణాలపై దాడులు చేసి ప్లాస్టిక్ నివారణకు చర్యలు చేపట్టాలని పలాస మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్ సచివాలయం ఉద్యోగులకు ఆదేశించారు. పలాస మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సచివాలయం కార్యదర్శులు, పారిశుద్ధ్య సూపర్వైజర్లుతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ నివారణపై కార్యదర్శులు, సూపర్వైజర్లు దష్టి సారించాలని, అమ్మకందారులపై దాడులు చేపట్టాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యాపారులపై సూపర్వైజర్లు, శానిటేష ఇన్‌స్పెక్టర్లు ఎందుకు దాడులు చేయడం లేదని ప్రశ్నించారు. పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో ప్లాస్టిక్ సంచులు వాడకం విపరీతంగా పెరిగిపోయిందని, చిన్న దుఖాణాలే కాకుండా చిన్న వ్యాపారులకు సరఫరా చేస్తున్న ప్లాస్టిక్ గోదాములపై దాడులు చేట్టాలని సూచించారు. వ్యాపారులు తగాదాలకు దిగితే వెంటనే తనకు తెలియజేయాలన్నారు. ప్లాస్టిక్ నివారణపై చిత్తశుద్ధి వహించాలని, ఎంతటి వారు ఫోన్ చేసినా దాడులు చేసిన వారు వాటిని ఖతారు చేయొద్దని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బంది, సూపర్‌వైజర్లు ఉదయం 6 గంటలకే వార్డుల్లో ఉండాలని, హాజరుకాని సిబ్బందికి పట్టికలో హాజరుకాలేదని నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివలక్ష్మితోపాటు పారిశుద్ధ్య సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నేరుగా సంక్షేమం

ఆమదాలవలస : అర్హత కలిగిన లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాలలో సంక్షేమ పథకాల లబ్ధిని జమ అవుతున్నాయని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని బెలమాం పంచాయతీ పరిధిలోని లొద్దలపేటలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నదీ లేనిదీ లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలు పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.వాసుదేవ రావు, మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు, విద్యుత్‌శాఖ ఎఇ రామారావు, సర్పంచ్ కనుగుల కిషోర్ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి'

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి చెందుతుందని ఎచ్చెర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి కొత్తకోట్ల సింహాద్రినాయుడు అన్నారు. ఎఐసిసి ఆదేశాలనుసారం సోమవారం మండలం కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్ల క్రితం మూడొందల ఉన్న గ్యాస్ బండ ధర ఇప్పుడు రూ.1200కు పెంచి... ఇప్పుడు ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగబోతున్న తరుణంలో రూ.200 తగ్గిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం వైఖరి ఏంటో ప్రజలకు అర్థమైందన్నారు. మణిపూర్ లో జరుగుతున్న దాడులకు ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపి ముఖ్యమంత్రి కనీస భాధ్యత వహించలేదని విమర్శించారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కె.లక్ష్మి, కె.జోగినాయుడు, ఎ.జగదీష్‌నాయుడు, వై.సూర్యనారాయణ, ఎం.గణేష్ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎఒ నరసింహమూర్తి

పాలవలసలో 'పొలంబడి'

సోంపేట: మండలంలోని పాలవలస రైతు భరోసా కేంద్రం పరిధిలో సోమవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి నరసింహమూర్తి రైతులకు సాగుపై అవగాహన కల్పించారు. చీడపీడల నివారణ, ఎరువుల వాడకంపై వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం సిబ్బంది వేప కషాయం, నీమాస్త్రాల తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. ఎం.శంకరరావు, కె.శ్రీను, జి.షణ్ముఖరావు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

జనసేనలోకి 50 కుటుంబాలు

వజ్రపుకొత్తూరు: పవన్ కల్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి 50 కుటుంబాలు పార్టీలో చేరాయని జనసేన నాయుకుడు దుర్గారావు తెలిపారు. సోమవారం వజ్రపుకొత్తూరు మండలం చిన్న మురహరిపురం గ్రామంలో టిడిపి, వైసిపికి చెందిన దాదాపు 50 కుటుంబాలు జనసేన పార్టీ కండువాలు వేసుకున్నారని ఆయన తెలిపారు.

దుర్గారావు సమక్షంలో జనసేనలో చేరిన కుటుంబాలు

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

ప్రజాశక్తి

తెలుగు దినపత్రిక

ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక అనుబంధం

శ్రీకాకుళం

మంగళవారం 5-9-2023 8 పేజీలు

విజ్ఞాన జ్యోతి సర్వేపల్లి

ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 5న టీచర్స్‌డేగా జరుపుకుంటున్నా, మన దేశంలో మాత్రం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజైన సెప్టెంబర్ 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నాం. 'ఉపాధ్యాయులు జాతిని తీర్చిదిద్దే శిల్పులు' అని ప్రకటించిన రాధాకృష్ణన్ ప్రపంచ ప్రజల మన్ననలు అందుకున్న మహా మేధావి. తత్వవేత్త, విద్యావేత్త, వేదాంతి, మానవతావాది. ఉపనిషత్తులతోపాటు భారతీయ తత్త్వశాస్త్రాన్ని, గ్రీకు తత్త్వశాస్త్రాన్ని అవగాహన చేసుకుని ప్రాచ్య పాశ్చాత్య తత్వశాస్త్రాలను సమన్వయం చేసిన ఘనత డాక్టర్ రాధాకృష్ణన్‌దే.

నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

భావితరానికి పునాది వేసే భవిత శిల్పులు ఉపాధ్యాయులు. విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగడంలో కీలక పాత్ర పోషిస్తారు. ఉపాధ్యాయుల బోధనా విధానం, విద్యార్థులను మలిచేతీరు, వారి భవితవ్యాన్ని నిర్ణయిస్తాయి. వ్యక్తిత్వ వికాసంతో బాలల్లో మానవతా విలువలు పెంపొందించేందుకు బోధనా విధానమే కీలకం. అందుకే భారతదేశంలో గురువును సాక్షాత్తూ దేవుళ్లతో పోల్చి పూజించారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞానజ్యోతులను వెలిగించే గురువులకు మనదేశంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించారు.

'దేశాన్ని తీర్చిదిద్దే మేధావులు ఉపాధ్యాయులే' అని నమ్మే మంచి ఉపాధ్యాయులు, గొప్ప తత్వవేత్త, రాజకీయ నాయకుడు అయిన 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబరు ఐదున. ఆయన స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ఉప రాష్ట్రపతి, రెండో రాష్ట్రపతి. మద్రాస్ ప్రెసిడెన్సీలోని తిరుత్తణిలో సర్వేపల్లి వీరాస్వామి, సీతమ్మ దంపతులకు సెప్టెంబర్5, 1888న రాధాకృష్ణన్ జన్మించారు. అతిసాధారణ కుటుంబం. తండ్రి ఓ జమిందారు వద్ద చిన్న ఉద్యోగం. తిరుత్తణిలోని ప్రైమరీ బోర్డు హైస్కూల్‌లో 1893లో ఆయన ప్రాథమిక విద్య ప్రారంభమైంది. చదువుంటే ప్రాణంగా భావించిన రాధాకృష్ణన్ ఎన్నికష్టాలు ఎదురైనా చదువుపట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శించలేదు. పేద కుటుంబం కావడం వల్ల విద్యాభ్యాసం చాలావరకు ఉపకార వేతనాలపైనే కొనసాగింది. ప్రాథమిక విద్య ముగియగానే తిరుపతిలోని హెర్మన్స్ బర్గ్ ఎవాంజెలికల్ లూథరన్ మిషన్ స్కూల్‌లో ఉన్నత విద్య కొనసాగించారు. అనంతరం మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశారు. 21

(మిగతా...2లో)

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అద్యాపకులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఎల్. కామేశ్వరరావు, MSc., B.Ed,
ప్రధానోపాధ్యాయులు,
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది.
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సోంపేట.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

It is Paradise of Knowledge & Wisdom
Swear that we care for your Children

BEST EDUCATION Smarmara
- 100% English Fluency,
- Audio Visual Aids for Nursery, LKG and UKG Classes.
- Play-way methods for Nursery and LKG classes.
- Study hours for UKG to 102 classes.
- Special care for weak students.
- Teaching through Educational C.D.s for 6th to 10th Classes

B. Chandra Mohan
Correspondent

St. JUDE'S SCHOOL
Visakha 'B' Colony, Behind Ramalaxmana Theatre,
SRIKAKULAM, Ph: 08942-220307; Cell : 9491106664

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

లక్ష్య సాధనకు... ఉజ్వల భవిష్యత్ కొరకు ఎంచుకున్న ఏకైక మార్గం... మీ SVRK

SVRK జూనియర్ కాలేజ్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ)
ఎం.ఎం.కోర్టుదగ్గర, గోపినాధపురం, టెక్కలి - 532201

అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న కళాశాల
విద్యార్థుల కలల తొలిమెట్టు - SVRK గెలుపుకు గట్టిపట్టు

అందిస్తున్న కోర్సులు
MPC, BiPC, HEC, CEC, MEC, (EM& TM)

ప్రిన్సిపాల్
మెట్ల మోహనరావు
ఫోన్: 9705593055

కరస్పాండెంట్
అన్నెపు ఉమామహేశ్వరరావు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అద్యాపకులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

గార రాజేష్ కుమార్
రాష్ట్ర కౌన్సిలర్, ఎ.పి.టి.ఎఫ్
ఎం.పి.యు.పి. స్కూల్, బారువ కోత్తూరు,
సోంపేట మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్
ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్)
శ్రీకాకుళం జిల్లా కమిటి

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

డి. కళ్యాణి
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
హుకుంపేట, వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అద్యాపకులకు, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

కె. వైకుంఠరావు
ప్రధానోపాధ్యాయులు - ప్రిన్సిపల్, జెడ్.పి. స్కూల్, ప్లస్ బ్రాహ్మణతర్లా.

ఎ. ఈశ్వరరావు
పి.జి.టి. (గణితం)

ఎ. మధుబాబు పి.జి.టి. (ఇంగ్లీష్)	కె. రమేష్ పి.జి.టి. (కెమిస్ట్రీ)	బి. సుధా కుమారి పి.జి.టి. (ఫిజిక్స్)	జి. చంద్రశేఖరరావు పి.జి.టి. (జంతు శాస్త్రం)
పి. ఈశ్వరరావు పి.జి.టి. (తెలుగు)	మెహర్ సుధ పి.జి.టి. (బోటనీ)	ఎస్. వెంకటరమణ రావు ఎస్.ఎ. (ఇంగ్లీష్)	కె. శ్రీనివాసరావు ఎస్.ఎ (బయాలజీ సైన్స్)
సి.హెచ్. పద్మలోచనం ఎస్.ఎ (పి.ఇడి)	డి. జనార్ధనరావు ఎస్.ఎ (గణితం)	జి. పద్మ ఎస్.ఎ (బయో సైన్స్)	డి. శివప్రసాద్‌రావు ఎస్.ఎ (పి.ఎస్)
జి. యామిని ఎస్.ఎ (ఇంగ్లీష్)	బి. కిషోర్ ఎస్.ఎ (గణతం)	బి. రజనీ కుమారి ఎస్.ఎ (తెలుగు)	ఎస్. జ్యోతమ్మ ఎస్.ఎ (ఎస్.ఎస్)
ఎం. అరుణ కుమారి ఎస్.ఎ (గణితం)	ఎస్. క్రిష్ణవేణి ఎస్.ఎ (పి.ఎస్)	బి. చిన్నారావు ఎస్.ఎ (హిందీ)	సిహెచ్. లక్ష్మీబాయి ఎస్.ఎ (తెలుగు)
వి. విష్ణాచారి ఎస్.ఎ (హిందీ)	ఎం. క్రిష్ణారావు ఎస్.ఎ (ఎస్.ఎస్)	ఎల్. రవితేజ జె.ఎ.	కె. కోటేశ్వరరావు ఆర్.ఎ.
డి. తులసీ రాణి ఒ.ఎస్	డి. సునీల్‌బాబు సి.ఆర్.ఎం.టి.	కె. జనార్ధనరావు Art Instructor	బాలికలకు ఎం.పి.సి, బై.పి.సి తరగతులు నిర్వహించబడుతున్నవి

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కళాశాల
బ్రాహ్మణతర్లా, పలాస మండలం.

సంస్కరణలు మంచి కోసం ఉండాలి

ఏదైనా సంస్కరణ అంటే మంచి కోసం అమలు చేయాలి. ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాల ఆకర్షించడం కోసం.. ఉపాధ్యాయుల సంఖ్యను పెంచి, నాణ్యమైన విద్య అందించదానికి కృషి చేయాలి. దీనికి భిన్నంగా పాఠశాల సంఖ్య కుదింపు... ఉపాధ్యాయుల సంఖ్య తగ్గింపు.. ఉపాధ్యాయులపై పని ఒత్తిడిని పెంచడం ద్వారా విద్యా రంగంలో సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుంది. దీనికోసం జిఒ 117ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై ఉపాధ్యాయుల్లో, ప్రజల్లో, విద్యార్థుల్లో వ్యతిరేకత ఉన్నా మొండిగా, పాలసీ పేరుతో అమలు చేస్తుంది. దీని పర్యవసానంగా సుమారు 25 వేల ఉపాధ్యాయ పోస్టులు కనుమరుగయ్యాయి. 4,600 పైగా ప్రాథమిక పాఠశాలలు విలీనానికి గురయ్యాయి. 14,200 ఏకోపాధ్యాయ పాఠశాలలగా మారాయి. 2,200 పాఠశాలల్లో 98 లోప ఎన్రోల్మెంట్ ఉన్న ప్రీ హైస్కూళ్లలో విద్యార్థులు సక్రమంగా ఎన్రోల్మెంట్ కాలేదు. 505 హైస్కూళ్లలోనూ పిల్లల సంఖ్య తగ్గింది. 18 వేల పాఠశాలల్లో ఈ సంవత్సరం ఎన్రోల్మెంట్ అరకొరగా ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇదే విధానాల అమలు అయితే భవిష్యత్‌లో చాలా ప్రాథమిక పాఠశాలలు కనుమరుగవుతాయి. ఈ సంవత్సరం మూడున్నర లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలను వదిలి బయటకు వెళ్లినట్లుగా గణాంకాలు చెప్తున్నాయి. నాడు-నేడు, జివికె కిట్లు, అమ్మబడితో అద్భుతంగా పాఠశాలను తయారు చేశారు. కానీ, పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులే తక్కువగా ఉన్నారు. ఉపాధ్యాయుల పోస్టులు మాత్రం భర్తీ చేయటంలేదు. ఉపాధ్యాయులపై పనిఒత్తిడిని పెంచేస్తున్నారు. పర్యవేక్షణ పేరుతో మానసిక వేధింపులకు గురి చేస్తున్నారు. పిల్లలకు మాతృభాషలో విద్యను అందించాల్సిన స్థానంలో బైజుస్, ఎన్‌సిఇఆర్‌టి, సిబిఎస్‌సి సిలబస్, టోఫేల్, ఐబి అనే కొత్త కొత్త విధానాల్ని అమలు చేస్తున్నారు. వీటన్నిటి వల్ల ఈ రోజు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ ఉంది. సంస్కరణలో నష్టాన్ని అంచనా వేసి మరింత లోతైన చర్చ జరిగి,, విద్యారంగంలో పిల్లలను పాఠశాలలకు ఆకర్షించే వైపు విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.

ఉపాధ్యాయులు బాధ్యతగా విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు, ఆయా ప్రాంతాల్లో ఉన్న తల్లిదండ్రులతో సమన్వ యం చేసుకుని ప్రభుత్వ పాఠశాల రక్షించే దిశగా కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. బడ్జెట్‌ని మిగిల్చుకోవటం ద్వారా విద్యా రంగంలో సంస్కరణలు ప్రవేశపెట్టడం ప్రభుత్వ విద్యారంగానికి నష్టం. అందుకని బడ్జెట్ చూడకుండా పాఠశాలల్లో ఉపాధ్యాయులను సరిపడా కేటాయింపు చేయడం, స్వేచ్ఛాయుత వాతావరణంలో భోధన చేసేటట్లుగా ప్రయత్నం చేయటం అవసరం. ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం ద్వారానే అందరికీ విద్య అందుబాటులోకి వస్తుంది.

- సంపతిరావు కిశోర్‌కుమార్,
యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉపాధ్యాయులపై నిర్లక్ష్యపు పోకడలు

ఉపాధ్యాయ వృత్తి ఎంతో నిబద్ధత కలిగింది. ఈ వృత్తిపై ప్రజల్లో ఎంతో గౌరవ భావం ఉంది. ఈ భావనకు భంగం కలిగించే రీతిలో పాలకులు అనుసరిస్తున్న విధానాలు నిర్లక్ష్యపు పోకడలను తలపిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనంత ఇబ్బందులు ఉపాధ్యాయులకు ఎదురవుతున్నాయి. ఉపాధ్యాయులు బోధనల ద్వారా పిల్లలకు తీర్చిదిద్దే బాధ్యతలు కలిగి ఉండాలి. కానీ, ప్రస్తుత ప్రభుత్వం బోధనతో పనిలేదన్నట్టు వ్యవహరిస్తోంది. బోధనేతర పనలు, యాప్‌లతో ఉపాధ్యాయులు నిత్యం వత్తిడికి గురవుతున్నారు. దీనివల్ల బోధనా శక్తి తగ్గడమే కాకుండా తరగతి గదులకు దూరం చేయాలన్న ఆలోచన సరికాదు. అలాగే దీర్ఘకాల పోరాటాల ద్వారా సాధించుకున్న అనేక ఆర్థిక సంబంధమైన అంశాలను గండికొడుతున్నారు. సకాలంలో జీతాలు చెల్లించని పరిస్థితి ఉంది. 11వ పిఆర్‌సిలో చెలిలంచాల్సిన అనేక అంశాలు నేటికీ పరిష్కరించ లేదు. పోరాడి సాధించుకుందామన్న మాట్లాడేవారు లేరు. తిరిగి నిర్బంధాలను ప్రయోగిస్తూ ఉపాధ్యాయులపై కేసులు పెడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడినప్పుడే ఉపాధ్యాయ వృత్తికి గౌరవం పెరుగుతుంది.

- చౌదరి రవీంద్ర,
యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి

విజ్ఞాన జ్యోతి సర్వేపల్లి

(మొదటిపేజీ తరువాయి)

సంవత్సరాల వయస్సులోనే మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో వేదాంత శాఖలో అసిస్టెంట్ లెక్చరర్‌గా పనిచేశారు. ఆ సమయంలోనే ఆయన భారతీయ తత్త్వశాస్త్రాలపై ఎన్నో రచనలు చేశారు. ఆయా రచనలు ఎందరినో ప్రభావితం చేశాయి. తత్వశాస్త్రంలో ఆయన ప్రతిభను గుర్తించిన మైసూరు విశ్వవిద్యాలయంవారు తమ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా నియమించారు. విద్యార్థులు ఆయన బోధనను ఎంతో శ్రద్ధతో వినేవారట. తర్వాత రవీంద్రనాథ్ ఠాగూర్ కోరిక మేరకు కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్య పదవిని చేపట్టాలని నిశ్చయించుకొన్నారు. తమ అధ్యాపకునికి వీడ్కోలు చెప్పడానికి వచ్చిన విద్యార్థులు రైల్వేస్టేషన్ దాకా రాధాకృష్ణన్‌ను జట్కాబండిపై ఎక్కించుకొని స్వయంగా బండిని లాక్కొని వెళ్లిన సంఘటన విద్యార్థులకు తమ గురువు రాధాకృష్ణన్‌పై గల ప్రేమ, గౌరవాన్ని తెలియజేస్తున్నాయి.

కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్యునిగా ఉన్నప్పుడు 'భారతీయ తత్వశాస్త్రం' అనే గ్రంథాన్ని రచించారు. ఇది అనేకమంది విదేశీ పండితుల ప్రశంసలు పొందింది. 'మీరు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ నుంచి డిగ్రీ తీసుకుంటే మీకు మరింత గొప్ప పేరొచ్చేది' అని ఒక మిత్రుడు అంటే, బదులుగా డాక్టర్ సర్వేపల్లి 'నేను ఆక్షఫర్డ్‌కు వెళ్ళితే అధ్యాపకుడిగానే వెళతాను, విద్యార్థిగా వెళ్లను' అని అన్నారు. అంతటి దేశభక్తి, స్వదేశీ విశ్వవిద్యాలయాల పట్ల అంత గౌరవం, ఆత్మాభిమానం. అలా అన్న ఆరేళ్ల తర్వాత ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటి వారి ఆహ్వానంపై తత్వశాస్త్రంపై ఉపన్యాసాలిచ్చేందుకు వెళ్లారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా దేశాలలో ఉపన్యాసాలిచ్చి మాతృదేశానికి పేరుతెచ్చారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆంధ్రా యూనివర్సిటి వైస్‌ఛాన్సలర్‌గా 1931 నుంచి 1936 వరకూ పనిచేశారు. 1939లో పండిట్ మదన్ మోహన్ మాలవ్య కోరిక మేరకు బనారస్ హిందూ యూనివర్సిటి ఛాన్సలర్‌గా 1948 సంవత్సరం జనవరి వరకూ పనిచేశారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత డాక్టర్ సర్వేపల్లి యునెస్కో ప్రతినిధిగా 1952 వరకూ పనిచేశారు. 1952లో భారతదేశ ప్రథమ ఉపరాష్ట్రపతిగా, తర్వాత దేశ రెండో రాష్ట్రపతిగా 1962 నుంచి 1967 వరకూ పనిచేసి మంచి రాజనీతిజ్ఞుతిడిగా పేరుపొందారు.

1962లో కొందరు మిత్రులు డాక్టర్ సర్వేపల్లి పుట్టినరోజు జరపడానికి ఆయన దగ్గరకు వచ్చిపుడు ఆయన దానిని సున్నితంగా తిరస్కరిస్తూ 'నా పుట్టిన రోజు వేరుగా జరిపే బదులు దానిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరిపితే నేను ఎంతో గర్విస్తాను' అని చెప్పి ఉపాధ్యాయ వృత్తిపట్ల తన ప్రేమను చాటారు. 1962 నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి జయంతిని ప్రభుత్వం అధికారికంగా భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తోంది. 'గురుపూజోత్సవం' పేరుతో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించడం సంప్రదాయంగా మారింది.

భారతీయ తత్వశాస్త్రాన్ని ఆంగ్లంలో విదేశాలకు పరిచయం చేసిన గొప్పవ్యక్తి డాక్టర్ సర్వేపల్లి. పుస్తకాలు కొనే ఖర్చు భరించలేక, ఉచితంగా లభించిన పుస్తకాలకు అనువుగా డిగ్రీలో తత్వశాస్త్రాన్ని ఎంచుకొన్న ఆయన, అందులోనే అంతర్జాతీయ ఖ్యాతి పొందే రచనలు చేయడం విశేషం. కేవలం 20 ఏళ్ల వయసులో ఎమ్మే డిగ్రీ కోసం ఆయన రాసిన పరిశోధనాత్మక వ్యాసం 'ది ఎథిక్స్ ఆఫ్ ద వేదాంత అండ్ ఇట్స్ మెటాఫిజికల్ ప్రిసపోజిషన్స్' పుస్తకంగా వెలువడింది. మైసూరు విశ్వవిద్యాలయంలో ఉండగా తొలిపుస్తకం 'ద ఫిలాసఫీ ఆఫ్ రవీంద్రనాధ్ ఠాగూర్' రాశారు. దేశీయ, అంతర్జాతీయ పత్రికల్లో ఎన్నో వ్యాసాలు రాశారు. ఉపనిషత్తులు, భగవద్గీత లాంటి భారతీయ వేదాంత, తత్వ గ్రంథాల సారాంశాన్ని ఆంగ్లంలో పరిచయం చేస్తూ రచనలు చేశారు. ఆయన రాసిన 'ద రీజిన్ ఆఫ్ రెలీజియన్ ఇన్ కాంటెంపరరీ ఫిలాసఫీ', 'యాన్ ఐడియలిస్టిక్ వ్యూ ఆఫ్ లైఫ్', ది ఫిలాసఫీ ఆఫ్ ఉపనిషద్స్', 'ఈష్టన్ రెలీజియన్ అండ్ వెస్టన్ థాట్స్' , 'ద దమ్మపద', ' రికవరీ ఆఫ్ ఫైత్' పుస్తకాలు అంతర్జాతీయంగా పేరొందాయి.

మనదేశ అత్యున్నత పురస్కారమైన 'భారతరత్న'తో సహా ప్రతిష్టాత్మకమైన 'నైట్‌హుడ్', 'ఆర్డర్ ఆఫ్ మెరిట్', 'జర్మన్ పీస్‌ప్రైజ్', 'టెంపుల్‌టన్ ప్రైజ్' వంటి అవార్డులు ఎన్నో అందుకున్నారు. బహుమతిగా వచ్చే సొమ్మును సైతం విద్యావ్యాప్తికే అందించడం విశేషం. అలా ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటిలో డాక్టర్ సర్వేపల్లి పేరుతో ఉపకారవేతనాన్ని ఇప్పటికీ ఇస్తున్నారు. రాష్ట్రపతిగా ఉన్నప్పుడు తనకు లభించే వేతనంలో కేవలం రూ.2500 మాత్రమే తీసుకొని మిగిలిన సొమ్మును ప్రధాని విపత్తు నిధికి విరాళమిచ్చేవారు. డాక్టర్ కె.ఎం.మున్షీతో కలిసి 'భారతీయ విద్యాభవన్'ను స్థాపించారు. మానవ జీవితంలో మంచిని పెంచాలని, ఉత్తమ సమాజాన్ని రూపొందించాలని, మతాన్ని సరిగా అర్థం చేసుకోవాలని బోధించారు. మానవుల్లో మమతానురాగాలను పెంచే దిశగా ప్రపంచం కృషిచేయాలన్నారు. అహింసా విధానాన్ని అనుసరించడం ద్వారా ప్రపంచదేశాలలో శాంతిని పెంచవచ్చున్నారు.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కీర్తి వైభవాలకు మరో తార్కాణం అనన్యసామాన్యమైనది. అనితర సాధ్యమైనది. యావత్ ప్రపంచంలో ఏ శాస్త్రజ్ఞునికీ, ఏ మహామేధావికీ, ఏ తత్వవేత్తకూ, ఏ రాజనీతిజ్ఞునికీ దక్కని అరుదైన గౌరవం సర్వేపల్లికి దక్కింది. ప్రపంచ దేశాలలో ప్రసిద్ధిచెందిన 152 విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించడం ఆయన ప్రజ్ఞాప్రతిభా విశేషాలకు ప్రతీకలు.

రాజ్యసభ అధ్యక్షుడిగా డాక్టర్ సర్వేపల్లి సభను నిర్వహించిన తీరు రాజకీయ నాయకుల మన్ననలను పొందింది. సభామర్యాదలకుగానీ, అధ్యక్షస్థాన గౌరవాలకుగానీ ఏమాత్రం భంగం వాటిల్లకుండా సభ్యుల కోపతాపాలకు, ఆవేశపూరిత ప్రవర్తనలకు అవకాశం కల్పించకుండా, హాస్యపు చెణుకులతో మృదువైన మందలింపులతో సభా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమంది 'పార్లమెంటేరియన్ల' ప్రశంసలు పొందారు. దేశాధ్యక్షునిగా తనదైన ముద్ర వేశారు. అవసరమైనప్పుడు ప్రభుత్వ విధానాలను అతి నిశితంగా, తీవ్రంగా విమర్శించడంలో వెనుకాడలేదు. పేరుకుపోతున్న అవినీతిని, జాతీయ వనరుల దుర్వినియోగాన్ని అభిశంసించారు.

1967లో పదవీ విరమణచేసి శేష జీవితాన్ని మద్రాస్‌లో గడిపారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 17 ఏప్రిల్ 1975లో తుదిశ్వాస విడిచారు. విద్యా, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక క్షేత్రాల్లో సర్వేపల్లి పోషించిన పాత్ర దేశనికే ఒక చుక్కానివంటిది. మహా మనీషి, మహోన్నతుడు, మహామహోపాధ్యాయుని జయంతి రోజైన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినంగా పరిగణించడం అత్యంత సమంజసం. అదే ఆయనకు వినమ్రంగా మనం అర్పించే నివాళి.

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పినట్లు జాతిని తీర్చిదిద్దే శిల్పులు ఉపాధ్యాయులు. నేడు మారుతున్న కాలానికి అణుగుణంగా ఉపాధ్యాయలోకం సమాజాన్ని అర్థంచేసుకోవాలి. తదనుగుణంగా తాను కూడా చైతన్యం పొందాలి. ఉపాధ్యాయుడంటే ఉత్త పాఠం చెప్పేవాడుకాదు. మార్పునకు అతడొక ప్రయోగశాల. సమాజ మార్పునకు ఉపాధ్యాయుడే కీలకం. అందుకే అతను వేసే ప్రతి అడుగు, ప్రతిచూపు, అతని ఆలోచనలధారలను సమాజం కనిపెడుతుంది. ఆచరించేందుకు ప్రయత్నిస్తుంది. ఆధిపత్య భావజాల సంస్కృతి హెచ్చుమీరిన ఈ రోజుల్లో నేడు ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే బడుగు బలహీన వర్గాల బాలలకు సమాజం పట్ల ఖచ్చితమైన అభిప్రాయాలు ఉండేట్లు బోధన సాగాలి. మంచి పౌరులుగా ఎదిగేందుకు మనం కృషిచేయాలి. నేటి సామాజిక పరిస్థితులను గమనించి ఉపాధ్యాయ వృత్తిని ప్రేమలో ముంచి తీయకపోతే బడులే మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. కేవలం ఉద్యోగ వృత్తి మీదనే ప్రేమకాదు పిల్లల మీద, తరగతి గది మీద, పాఠశాల మీద అట్టడుగున ఉన్న అణగారిన వర్గాలమీద ప్రేమ ఉండాలి. అలా లేకపోతే ఉపాధ్యాయుని ఉనికి కూడా భంగమే. బెత్తం పట్టుకోవడమంటే ఉపాధ్యాయుని అపజయానికి ప్రతీక. నేటి కాలంలో చదువు చెప్పటం అంటే ఒకపొరపైకి మరో పొరను ఎక్కించడంలాంటిది.

మన సమాజం ఆర్థిక, సామాజిక అసమానత పొరలతో నిండిఉంది. చదువుంటే సమాజాన్ని చైతన్యపరిచేది. మారుతున్న కాలంతోపాటు ఉపాధ్యాయుడూ మారాలి. అసలు మారుతున్న కాలాన్ని, విధానాలను అంచనా వేయలేనివాడు భూత భవిష్యత్ కాలాన్ని ఊహించలేడు.

ప్రపంచీకరణ నేపథ్యంలో విద్య అంగడి సరుకుగా మారిన నేటి తరుణంలో విద్యావ్యవస్థలో విచ్ఛిన్నకర ధోరణులు ప్రవేశించాయి. పాఠశాలల్లో గ్రంథాలయాలు, ఆట స్థలాలు, ప్రయోగశాలలు, తరగతి గదులు ఉంటేనే ఉపాధ్యాయుడు తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించగలుగుతాడు. సరియైన వసతులు కల్పించకుండా విద్యా ప్రమాణాల పతనానికి ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరిగాదు. ఇప్పటికే దిగజారిపోయిన విద్యా ప్రమాణాలపై ప్రభుత్వాలు దృష్టిపెట్టకపోతే టీచర్లను మొక్కుబడిగా సత్కరించే రోజుగానే ఉపాధ్యాయ దినోత్సవం మిగిలిపోయే ప్రమాదం ఉంటుందని పాలకవర్గాలు గుర్తుంచుకోవాలి.

అతి పిన్న వయస్సు నుంచే పెద్దల పట్ల గౌరవభావంతో మెలగడాన్ని ఆచరణలో చూపించి ఆధునిక సమాజంలో గురుశిష్య సంబంధాలకు ప్రాణం పోసి అటు గురువులకు, ఇటు విద్యార్థులకు ఆదర్శప్రాయుడైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అడుగుజాడల్లో నేటితరం నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందరికీ ఆదర్శప్రాయుడైన ఆ మహనీయుని జయంతిరోజును 'గురుపూజోత్సవం'గా తమకు విద్యనందిస్తున్న ఉపాధ్యాయులను సత్కరించడం ఆనవాయితీగా మారింది. ఈ సెప్టెంబర్ 5న ఉపాధ్యాయవృత్తికి గౌరవం కల్పించిన ఆ మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటూ ఉపాధ్యాయలోకం దీన్ని ఒక పండుగలా నిర్వహించుకుంటూ, నానాటికీ గురుశిష్యుల బంధాలు వికటిస్తున్న ప్రస్తుత తరుణంలో వారిని ఉత్తమపౌరులుగా, ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు నడుంబిగించడానికి అంకురార్పణ జరగాలి. ◆

డిజిటల్ బోధన దిశగా అడుగులు

- జిల్లాలో 333 స్కూళ్లకు స్మార్ట్ టీవీలు
- 1574 ఐఎఫ్‌పిఎస్‌లు సరఫరా
- పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక శ్రద్ధ
- ఆర్‌టిఇ ద్వారా 184 మందికి ప్రవేశాలు
- 'ప్రజాశక్తి'తో డిఇఒ కె.వెంకటేశ్వరరావు

ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో డిజిటల్ బోధనకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని డిఇఒ కె.వెంకటేశ్వరరావు చెప్పారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని తెలిపారు. డిజిటల్ బోధనకు అవసరమైన స్మార్ట్ టివిలను, ఐఎఫ్‌పిఎస్ (ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్)ను అందిస్తున్నామని పేర్కొన్నారు. స్మార్ట్ టివిలు, ఐఎఫ్‌పిఎస్‌ల వినియోగం, బోధనా పద్ధతులపై ఇప్పటికే రెండు విడతల్లో ఉపాధ్యాయులకు శిక్షణ నిచ్చామని తెలిపారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు ఇప్పటి నుంచే కార్యాచరణ మొదలు పెట్టామని తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం నేపథ్యంలో 'ప్రజాశక్తి' ఇంటర్వ్యూలో అనేక అంశాలను వివరించారు. తొలుత జిల్లాలో విద్యా రంగం ప్రగతికి పాటుపడుతున్న ఉపాధ్యాయులకు ఆయన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. - ప్రజాశక్తి, శ్రీకాకుళం ప్రతినిధి

? జిల్లాలో పాఠశాలల్లో డిజిటల్ విద్యా బోధనకు తీసుకుంటున్న చర్యలు వివరించగలరు?

పాఠశాల్లో డిజిటల్ విద్యా బోధనలో భాగంగా 333 స్కూళ్లకు ప్రభుత్వం స్మార్ట్ టివిలను మంజూరు చేసింది. ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్‌ను 1574 మంజూరు చేశాం. వాటిని ఇప్పటికే ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేశాం. జిల్లాలో 66 స్కూళ్లకు ఇంటర్నెట్ సౌకర్యం ఉంది. మిగిలిన స్కూళ్లకూ త్వరలో నెట్ సౌకర్యం కల్పిస్తున్నాం.

? విద్యార్థులకు డిజిటల్ బోధనకనుగుణంగా ఉపాధ్యాయులకు శిక్షణ ఏమైనా ఇచ్చారా?

స్మార్ట్ టివిలు, ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ వినియోగించి విద్యార్థులకు బోధించడంపై 746 స్కూళ్లలో పనిచేస్తున్న 9,273 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించాం. ఇప్పటివరకు 6,559 మందికి శిక్షణ ఇచ్చాం. జూలైలో మొదటి విడత కింద 4,987 మందికి, ఆగస్టులో రెండో విడత కింద 1572 మందికి ఇచ్చాం.

? జిల్లాలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధనకు ఎటువంటి కార్యాచరణ అమలు చేయనున్నారు?

జిల్లాలో 2022-23 విద్యా సంవత్సరంలో జిల్లాలో 84.53 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. 34 ప్రభుత్వ పాఠశాల్లో శాతశాతం పాసయ్యారు. ఒక్క పాఠశాలలోనూ జీరో ఉత్తీర్ణత నమోదు కాలేదు. 2024 మార్చిలో జరగబోయే పరీక్షల్లో అందరూ పాసయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. గతేడాది ఏయే మండలాల్లో ఉత్తీర్ణత శాతం తగ్గిందో గుర్తించి, పెంచేందుకు చర్యలు తీసుకుంటాం.

? పాఠశాలల పనితీరు, విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఎటువంటి చర్యలు చేపట్టనున్నారు?

ఉపాధ్యాయులంతా సమయపాలన పాటించేలా చర్యలు తీసుకుంటున్నాం. పాఠ్యాంశాల బోధన, సిలబస్ తదితర అంశాలపై డిప్యూటీ డిఇఒలు, ఎంఇఒలు పత్యక్ష పర్యవేక్షణ చేస్తున్నారు

? జిల్లాలో 2023-24 విద్యా సంవత్సరంలోనూ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గాయని తెలుస్తోంది? విలీన ప్రభావం ఏమైనా ఉందా?

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలపై పెద్దగా విలీన ప్రభావం పెద్దగా లేదు. జిల్లాలో ఈ సంవత్సరం 3,179 మంది ప్రభుత్వ పాఠశాల్లో చేరారు. గతేడాది 3899 మంది చేరారు. నాడు-నేడు పనులతో పాఠశాలల్లో మెరుగైన వసతులు, డిజిటల్ బోధనతో ప్రభుత్వ పాఠశాలల వైపు తల్లిదండ్రులు ఆకర్షితులవుతున్నారు.

? జిల్లాలో విద్యా హక్కు చట్టం (ఆర్‌టిఇ) అమలు ఎలా జరుగుతోంది? ఉచితంగా విద్యాబోధన చేయాల్సి ఉన్నా కొన్ని ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లు వేర్వేరు రూపాల్లో ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

జిల్లాలో ఆర్‌టిఇ ద్వారా మూడు దశల్లో 212 మందికి వివిధ ప్రయివేట్, కార్పొరేట్ స్కూళ్లకు కేటాయించాం. అందులో 184 మంది వరకు చేరారు. గతేడాది 151 మందికి కేటాయించగా 117 మంది చేరారు. ఆర్‌టిఇ ద్వారా పూర్తిగా ఉచితంగా విద్య అందించాల్సిందే. ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం.

? పాఠశాలల విలీనంతో కొన్నిచోట్ల వసతి సమస్య తలెత్తుతోంది. విద్యార్థులు ఇరుకు గదుల్లోనే పాఠాలు వినాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా?

మన బడి నాడు-నేడు రెండో విడతలో 1058 స్కూళ్ళు, 38 జూనియర్ కళాశాలలను అభివృద్ధి చేసేందుకు రూ.427.73 కోట్లను కేటాయించింది. అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులతో పాటు అదనపు తరగతి గదుల నిర్మాణ పనులూ ఉన్నాయి. అదనపు గదుల నిర్మాణం పూర్తయితే విద్యార్థుల ఇబ్బందులు తీరుతాయి.

గురువుకు వందనం

గురువు, విశ్రాంత భౌతికశాస్త్ర ప్రొఫెసర్ చిలుకూరి శాంతమ్మ నాకు మార్గదర్శిగా ఉండి భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ పొందేటట్టు చేసి, డిగ్రీ కాలేజీ స్థాయిలో బోధన, వివిధ నైపుణ్యాలు నేర్చుకునేట్టు చేసి, రాష్ట్ర బెస్ట్ టీచర్ అవార్డు పొందగలిగే క్రమశిక్షణ, యోగ్యత ఇచ్చి, వందలాది ఇంజినీర్లను, డాక్టర్లను తీర్చిదిద్దే సామర్థ్యం ఏర్పరిచింది. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులే తమ సొంత పిల్లలుగా, విద్యాలయాల్లో ప్రపంచంగా నిస్వార్థతతో అహర్నిశలు పరిశోధనలు శాంతం చేశారు. 94 ఏళ్ల వయసులోనూ తన నివాసమైన విశాఖపట్నం నుంచి విజయనగరం వరకు ఊతకర్ర ఆధారంగా వెళ్లి... పాఠాలు బోధించే గురుమూర్తి విద్యాలోకానికి మార్గదర్శి.

- డాక్టర్ కమ్మినాన మధుసూదన్, విశ్రాంత లెక్చరర్, విశాఖ స్కూల్ చైర్మన్, శ్రీకాకుళం

తండ్రే గురువు

మా తండ్రి అలగరి పాపారావు ఉపాధ్యాయునిగా 35 ఏళ్ల పనిచేశారు. తండ్రి చెప్పిన చోటే తాను విద్యార్థిగా కొనసాగాను. ప్రాథమిక విద్య నుంచి తండ్రే నా గురువు. తండ్రి వద్దనే క్రమశిక్షణ, విద్యాబుద్ధులను నేర్చుకున్నాను. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా తండ్రిని గుర్తు చేసుకుంటున్నాను. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు, సూచించిన క్రమశిక్షణను విద్యార్థులు అలవర్చుకుంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది.

- ఎ.వెంకట మురళీకృష్ణ, హెచ్ఎం, నగర పాలక ఉన్నత పాఠశాల, బలగ

ప్రగతి పథంలో పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల

ప్రజాశక్తి- పలాస

పలాస ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రగతి పథంలో సాగుతోంది. అద్భుత ఫలితాలతో జిల్లాలో 4వ స్థానంలో నిలిచింది. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అద్భుత పథకం నాడు-నేడు పనులతో చక్కని సౌకర్యాలనూ సొంతం చేసుకుంటోంది. ఈ ప్రస్థానంలో కళాశాల ప్రిన్సిపల్ బాడ వెంకట మోహన్, అధ్యాపకుల శ్రమ దాగి ఉంది.

నాడు-నేడు

కళాశాలకు రూ.1.4 కోట్లతో నాడు-నేడు పనులకు మంజూరయ్యాయి. దీనివల్ల రెండు ఆర్ఒ ప్లాంట్లు, బాలబాలికలకు చక్కని సౌకర్యాలతో మరుగుదొడ్లు, తరగతి గదుల మరమ్మతులతో పాటు అనేక సౌకర్యాలు సమకూరాయి. దాదాపుగా పనులు పూర్తి కావస్తున్నాయి.

మంత్రి ప్రత్యేక చొరవ

మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నాడు-నేడు పథకం ద్వారా కళాశాలకు అభివృద్ధి మంజూరు చేయించడంలో ప్రత్యేక చొరవ చూపారు. అలాగే అధ్యాపకులు ప్రత్యేక ప్రణాళికతో చేస్తున్న బోధనతో మంచి ఫలితాలు సాధ్యమవుతున్నాయి. ఇదే స్ఫూర్తితో ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల

జగనన్న ఆణిముత్యాలు

2023 ఇంటర్ ఫలితాల్లో కళాశాల హెచ్ఇసి విద్యార్థిని ఇప్పిలి చామంతి 925 మార్కులతో నియోజకవర్గ, జిల్లా టాపర్‌గా నిలిచి జగనన్న ఆణిముత్యాలు పురస్కారాలను అందుకుంది. ఇందుకుగాను రూ.65 వేలు బహుమతి చామంతి సొంతమైంది. అలాగే బైపిసిలో వజ్జ వెన్నెల, సిఇసిలో సవర గీత నియోజకవర్గ టాపర్లుగా నిలిచి చెరో రూ.15 వేలు అందుకున్నారు. హెచ్ఇసి విద్యార్థి రెయ్యి రాకేష్ 15వ ర్యాంకు సాధించి ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలకు ఎంపికయ్యాడు. కళాశాలకు చెందిన 10మంది ఎంపిసి, బైపిసి విద్యార్థులు ట్రిపుల్ ఐటి ద్వారా స్టేట్‌లో చేరారు. ఎంపిసి విద్యార్థి జుదిష్టి ఎంసెట్‌లో ప్రతిభతో ఇంజినీరింగ్‌లో చేరాడు.

ఉపాధ్యాయుల హోదా ఎక్కడ?

అక్టోబర్ 5 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం. అంతర్జాతీయ విద్యావైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ (యునెస్కో) 1966 సెప్టెంబర్ 21 నుండి 15 రోజుల పాటు పారిస్‌లో ఉపాధ్యాయుల పరిస్థితిపై ప్రత్యేకంగా అంతర్జాతీయ సదస్సు నిర్వహించింది. అనేక దేశాలు, ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ కార్మిక సంస్థ మరియు వివిధ ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్న ఆ సదస్సు ఉపాధ్యాయుల హోదా పెంచడానికి వారి హక్కులు, బాధ్యతలకు సంబంధించి కొన్నినిర్దిష్టమైన సిఫార్సులతో సమగ్రమైన పత్రాన్ని ఆమోదించడం జరిగింది. 28 సంవత్సరాల తర్వాత 1994లో యునెస్కో చేసిన సమీక్షల ఆ పత్రం 'ఎక్కడ వేసిన గొంగడి అక్కడే' అన్నచందంగా మిగిలిపోయినట్లు, ఆనాటి సిఫార్సులు కాగితాల్లోనే కరిగిపోతు న్నట్లు గుర్తించింది.

ఆ లోపాన్ని అధిగమించుటకై దానికి ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించడం జరిగింది. 'స్టేటస్ ఆఫ్ ది టీచర్స్' పత్రాన్నిఆమోదించిన అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి, సదరు సిఫార్సుల అమలును ప్రతియేటా సమీక్షించాలని నిర్ణయించడం జరిగింది.

తమ వృత్తి హోదాను నిలబెట్టుకోవడంలో ఉపాధ్యాయులకూ బాధ్యత ఉంది. వృత్తిపరమైన పనివిధానంలో ఉపాధ్యాయులు అందరూ వీలైనంత వరకు అత్యున్నత ప్రమాణాలనుసాధించాలి. నైతిక నియమావళిని లేదా ప్రవర్తనా నియమాలను ఉపాధ్యాయ సంఘాలు రూపొందించాలి. అలాంటి సూత్రాలు వ్యక్తికి గల ప్రతిష్ఠను పెంచేందుకు, అంగీకరించిన సూత్రాల మేరకు వృత్తిపరమైన విధులను నిర్వర్తించేందుకు ఉపయోగపడతాయి. వ్యక్తిగత అభివృద్ధిని సాధించేందుకు సామాజిక, ప్రజా జీవితాల్లో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలి. ఎన్నికల్లో నిలబడేందుకు, ప్రజా ప్రతినిధులుగా సేవలు అందించేందుకు ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలి. సాధారణ పౌరులు అనుభవిస్తున్న అన్ని హక్కులూ వారికీ ఉండాలి. ప్రజాప్రతినిధిగా ఉన్న కాలంలో బోధనా విధులకు దూరంగా ఉండే అవకాశాన్ని కల్పించాలి. ప్రజా ప్రతినిధి పదవీ విరమణ తరువాత గతంలో తాను నిర్వహించిన అదే పోస్టుకుగానీ, దానికి సమానమైన పోస్టులకు గానీ తిరిగి వచ్చే అవకాశం ఇవ్వాలి.

వేధింపులకు గురిచేయడం సరికాదు

సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు ప్రశ్నిస్తే వేధింపులకు గురి చేస్తున్నారు. విద్యాశాఖను నిర్వీర్యం చేస్తూ నాలుగున్నరేళ్లుగా సమస్యల పరిష్కరించడం లేదు. మరోవైపు ఉన్నతాధికారులు విద్యార్థుల, వారి తల్లిదండ్రుల ముందు ఉపాధ్యాయులపై అనుసరిస్తున్న వైఖరి సరైంది కాదు. ఉపాధ్యాయులకు పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సిపిఎస్‌ను రద్దు చేస్తానని ఇచ్చిన హామీ నేటికీ నెరవేర్చకపోగా... జిపిఎస్ పేరుతో కొత్త డ్రామా ఆడుతున్నారు. ఇచ్చిన హామీ నెరవేర్చాలి. సమస్యలను పరిష్కరించాలని కోరితే అక్రమ అరెస్టులు, అక్రమ కేసులు, ఇళ్ల వద్ద, స్కూళ్ల వద్ద నిర్బంధంలతో ఉపాధ్యాయ ఉద్యమాన్ని అణచివేయాలని జరుగుతున్న ప్రయత్నం సరైంది కాదు. ఇప్పటికే విద్యావ్యవస్థ మనుగడ ప్రశ్నార్థకమైంది. ఉపాధ్యాయులపై ప్రభుత్వానికి ఉన్న భావన, నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి.

- పేడాడ కృష్ణారావు, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

సంస్కరణలతో విద్యావ్యవస్థ నిర్వీర్యం

జిఒ నంబరు 117 పేరుతో ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తోంది. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొస్తామని చెప్పి ఉన్న స్కూళ్లను ఎత్తి వేసే ప్రక్రియను చేపట్టారు. అందులో భాగంగానే ఈ జిఒను తీసుకొచ్చారు. పిల్లలు లేరన్న కారణం చూపి వందల సంఖ్యలో స్కూళ్లను మూసి వేశారు. ఉపాధ్యాయ పోస్టులను రద్దు చేశారు. మరో వైపు బోధన తరగతులను కాదని, బోధనేతర పనుల్లో ఉపాధ్యాయులను వినియోగిస్తూ తరగతి గదులకు దూరం చేస్తున్నారు. నిర్మాణం పనులు, యాప్‌లు, మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ, మరుగుదొడ్ల పర్యవేక్షణ పనుల్లో ఉపాధ్యాయులు పనిచేయాలని నిర్దేశిస్తున్నారు. మరో వైపు ఉపాధ్యాయులపై ప్రజల్లో గౌరవ భావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం పనికట్టుకుని ప్రయత్నిస్తోంది. ఉపాధ్యాయులంతా సమిష్టి పోరాటాల ద్వారానే దీన్ని తిప్పికొట్టాల్సిన అవసరముంది.

- మజ్జి మదన్‌మోహన్, ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
తారకేశ్వర్ పండా, M.Sc, B.Ed,
ప్రధానోపాధ్యాయులు,మరియు ఉపాధ్యాయులు,
ZPH Scool, ప్లస్, వజ్రపుకొత్తూరు.

మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత
పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు
మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
టి.తులసీరావు
ఎం.ఇ.ఓ-1
వజ్రపుకొత్తూరు మండలం
బి. వెంకటరమణ
ఎం.ఇ.ఓ-2
వజ్రపుకొత్తూరు మండలం

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
వజ్రపుకొత్తూరు మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
బి.రాఘవదాసు, B.Sc, B.Ed
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది,
ZPH School ,అమలపాడు, వజ్రపుకొత్తూరు మండలం


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సోంపేట మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
ఎం. దామోదరరావు
BSc., B.Ed, ప్రధానోపాధ్యాయులు
Group-2, Head Master,
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది
జెడ్.పి.జి.హెచ్ స్కూల్, సోంపేట.


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
వజ్రపుకొత్తూరు మండలంలో
ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎం.వి. కామేశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు,
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది
ZPH Scool, దేవునల్తాడ, వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సోంపేట మండలంలో
ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల,
ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు
మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
గేదెల ఈశ్వరరావు
ఎస్.జి.టి
M.P.P Scool, మాకన్నపురం,
సోంపేట మండలం.

ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు
శ్రేయోభిలాషి
జి. సిగడాం.

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
డి. శ్రీనివాసరావు, MSc., B.Ed
ప్రధానోపాధ్యాయులు
డి. ప్రకాశరావు, MA., M.Ed
వార్డెన్
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ
ఉన్నత పాఠశాల.
జయపురం, నందిగాం మండలం, శ్రీకాకుళం.

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
గొర్లె కామరాజు
MSc., B.Ed,
ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల,
నడుమూరు, సోంపేట మండలం.

ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
ఎం. శాంతి కుమార్
టీచర్
బి. లేపాక్షి
టీచర్
ఎంపియుపి స్కూల్
తాళభద్ర, సోంపేట మండలం

పలాస మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు మరియు
ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
గున్న మధుసూదన్ రావు
ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత,
ఎంపిపి స్కూల్, సూదికొండ, పలాస మండలం
శ్రీమతి మాదిన జయప్రద
టీచర్
ఎంపిపి స్కూల్, పలాస , పలాస మండలం

వజ్రపుకొత్తూరు మండలంలో
ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల,
ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు
మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
టి. అప్పలస్వామి
B.Sc, B.Ed
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది,
ZPH School, నగరం పల్లి, వజ్రపుకొత్తూరు మండలం


ఉపాధ్యాయ
మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు
జిల్లా పరిషత్
ఉన్నత పాఠశాల
అక్కులపేట,
ఆమదాలవలస మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు
బి. యమున
ప్రధానోపాధ్యాయులు
మరియు ఉపాధ్యాయులు
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల,
కొర్లకోట, ఆమదాలవలస మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
డి. దశరథి
ప్రధానోపాధ్యాయులు.
ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ
మరియు సిబ్బంది
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలాస.


ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా పరిషత్ హైస్కూల్ మరియు మండల పరిషత్ ప్రైమరీ స్కూల్,
కర్తలపాలెం, సోంపేట మండలం.
ఎస్. రాజేశ్వరి
హెచ్,ఎం
ఎస్. చాణక్య
ఎస్.ఎ, సోషల్
పి. సత్యవతి
ఎస్.ఎ, ఎన్.ఎస్
పి.బాబురావు
ఎస్.ఎ, ఇంగ్లీష్
ఎస్. రవికుమార్
ఎస్.ఎ, పి.ఎస్
టి.తేజేశ్వరరావు
ఎస్.ఎ, గణితం
ఒ. పద్మిని
ఎస్.ఎ, గణితం
జి. ఈశ్వరరావు
ఎస్.ఎ, పి.డి
బి. సూర్యానారయణ
ఎస్.ఎ, ఎస్.ఎస్
కె. షర్మిళ
ఎస్.ఎ, తెలుగు
బి. హరిక్రిష్ణ
ఎస్.ఎ, హిందీ
ఎల్. బాబురావు
ఎస్.జి.టి
కె. వెంకటరమణ
ఎస్.జిజటి

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పి.రమేష్ స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
వి. శ్రీనివాసరావు స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)
శ్రీమతి వై. క్రిష్ణ స్కూల్ అసిస్టెంట్ (బయాలజీ)
ఆర్. లక్ష్మణరావు స్కూల్ అసిస్టెంట్ (హిందీ)
పి.కిషోర్ స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)
టి. మహందాత స్కూల్ అసిస్టెంట్ (గణితం)
బి. ప్రతాప్ కుమార్ ఎస్.జి.టి
సంతోషిణి పండా ఎస్.జి.టి
మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల
ఉద్దానం రామకృష్ణాపురం, వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సాహుకారి గోవిందరావు
సెకండరీ గ్రేడ్ టీచర్,
M.P.P స్కూల్, తెలుగు,
బ్రాహ్మణ కొర్లాం, సోంపేట మండలం.


ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది,
బొడ్డపాడు,పలాస మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎస్. ఈశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు
ఎం. క్రిష్ణరావు
వార్డెన్
ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల,
సవరలింగపురం, నందిగాం మండలం, శ్రీకాకుళం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
వై.దాలిబంధు
అధ్యక్షులు
టి.చంద్రశేఖర్
ప్రధాన కార్యదర్శి
పి.ఆర్.టి.యు
సోంపేట మండలం


ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
నిమ్మతొర్లాడ,
ఆమదాలవలస మండలం.


ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఇ. సిద్దేశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు,
ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,
యు.పి. స్కూల్, బ్రాహ్మణ తర్లా,
పలాస మండలం.


ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పైల సంజయ్ కుమార్
స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)
ZPH స్కూల్, బాతుపురం,
వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
లక్కినాన. ఢిల్లేశ్వరరావు
ఎల్.ఎఫ్.ఎల్., హెచ్.ఎం
ఎం.పి.పి స్కూల్
పద్మనాభపురం కాలనీ, పలాస మండలం.
గురువెళ్ళి పద్మ
జీవ శాస్త్ర ఉపాధ్యాయురాలు
జెడ్.పి.హెచ్. స్కూల్
బ్రాహ్మణతర్లా, పలాస మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ
శ్రీ విజ్ఞాన్
ఇంగ్లీష్ మీడియం స్కూల్
కంచిలి.
ఎల్.కె.జి. నుండి 7వ తరగతి వరకు (ఇంగ్లీషు మీడియం)
సి.హెచ్.ఉమ, ప్రిన్సిపాల్.
సి.హెచ్. ఆదినారాయణ
కరస్పాండెంట్.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పలాస మండలంలో
ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల,
ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు
మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఎం.ఎస్. చంద్రశేఖర్
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది,
పాత టెక్కలి, వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
మూల వెంకటరావు
ఉపాధ్యాయులు,
ఎం.పి.పి. స్కూల్, అనంతపురం
సోంపేట మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ హరిపురం అభివృద్ధికి
అహర్నిశలు శ్రమిస్తూ అకుంఠిత దీక్షతో పని చేస్తున్న
ఉపాధ్యాయునీ ఉపాధ్యాయుల అందరకీ,
పాఠశాల పేరెంట్స్ కమిటీకిపాఠశాల
అభివృద్ధి కమిటీకి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.
గవర ఉమారాజ్
ప్రధానోపాధ్యాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్
హరిపురం, మందస మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పలాస మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సాప మన్మధరావు
స్కూల్ అసిస్టెంట్, ZPH Scool,
చిన బడాం, పలాస మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పలాస మండలంలో ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల,
ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
తలగాన హేమరావు
ప్రధానోపాధ్యాయులు
మరియు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
రంగోయి, పలాస మండలం

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
రోణంకి. అనంత రావు
M.Sc, B.Ed,
ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు
ZPH School మామిడిపల్లి,
సోంపేట మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
పలాస, సోంపేట మండలాల్లో..
ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల,
ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు
మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఆర్. రాజేంద్రరెడ్డి
నాడు-నేడు ఎ.ఇ.ఇ, పలాస మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అద్యాపకులకు,
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
బాడ వెంకట మోహన్
ప్రిన్సిపాల్,
గవర్నమెంట్ జూనియర్ కళాశాల, పలాస.
అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది
గవర్నమెంట్ జూనియర్ కళాశాల - పలాస.

ప్రభుత్వ విద్యకు ప్రాధాన్యం

- స్కూళ్లలో పెరిగిన మౌలిక వసతులు
- అందుబాటులో ఆంగ్ల విద్యాబోధన
- సమగ్ర శిక్ష ఎపిసి డాక్టర్ జయప్రకాశ్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత నిస్తుందని సమగ్ర శిక్షా అభియాన్ డాక్టర్ రోణంకి జయప్రకాష్ అన్నారు. టీచర్స్ డే సందర్భంగా 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాల క్రితం ప్రభుత్వ స్కూళ్లలో చదువుకుని ఉన్నత ఉద్యోగాలు, పదవులు సాధించిన వారు ఉన్నారని అన్నారు. అంతటి ప్రాధాన్యత ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో కొంత కాలం మౌలిక వసతులు లేక, విద్యార్థుల అవసరాలు తీర్చుకోలేని స్థితి ఉండేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్య ఉన్నతికి అనేక సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. ఈ సంస్కరణల్లో భాగంగానే మౌలిక వసతులు సమకూర్చడంతో పాటు ఆంగ్ల విద్యాబోధన అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వారికి సక్రమమైన పద్ధతిలో విద్యను అందించాల్సిన బాధ్యత గురువులపై ఉందన్నారు.

? పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన ఎలా ఉంది?

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు రూపురేఖలను మార్చు కున్నాయి. అందుకోసం పెద్ద ఎత్తున ప్రభుత్వం నిధులు విడుదల చేయడం వల్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల్లో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయి. పాఠశాలలకు ప్రహరీ నిర్మాణం, భవనాల మరమ్మతులు, రంగులు మార్చడం, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం కల్పించడం, మరుగుదొడ్ల నిర్మాణం, విద్యార్థులు కూర్చునేందుకు అనువైన బెంచీలు, తరగతి గదుల్లో స్క్రీన్‌లు, ఫ్యాన్లలను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులు ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. వీటికి తోడు ఇతర సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తోంది. అమ్మఒడి, వసతిగృహ సౌకర్యం , ఉన్నత విద్యార్హతలున్న ఉపాధ్యాయుల చేత విద్యాబోధన, సాంకేతిక విద్యను అందుబాటులోకి తేవడం వల్ల చదువుపై విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోంది.

? అక్షరాస్యతకు సమగ్ర శిక్షా ఎలా ఉపకరిస్తోంది?

అక్షరాస్యతను సాధించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం. విద్యార్థి ఉన్నతికి మౌలిక వసతులు, రంగులు, పాఠ్యపుస్తకాలు, యూనిఫారం, బ్యాగ్‌లు, చదవుపై ఆసక్తిని పెంచుతుంది. యాప్‌లను అందుబాటులోకి తీసుకురావడం వల్ల విద్యాబోధనపై శ్రద్ధ చూపుతున్నారు. ప్రస్తుతం ప్రజల్లో ప్రభుత్వ విద్యకు ఆదరణ పెరిగింది. ఉపాధ్యాయులు అంతకుమించి శ్రమిస్తున్నారు. పాఠశాలల్లో వచ్చే ఉత్తీర్ణతా శాతం కంటే మార్కులు ప్రామాణికంగా ప్రయివేటుకు ధీటుగా పోటీపడుతున్నారు. అందువల్లే అనేక సందర్భాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు పోటీ పరీక్షల్లో సైతం రాణిస్తున్నారు. నాలుగు గోడల మధ్య చదువుకునే పద్ధతికి స్వస్తి పలికి ఉపాధి అవకాశాల పొందడానికి చిన్నతనం నుంచే నైపుణ్యాభివృద్ధి, సాంకేతికపై అవగహన కల్పిస్తున్నారు.

? కస్తూరీబాల్లో చదువులు ఎలా సాగుతున్నాయి?

జిల్లాలో 18 కస్తూరిబా విద్యాలయాలు ఉన్నాయి. వాటిలో చదవుకునే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. ఇప్పుడు కాలేజీ విద్యను అదే కాంపౌండ్‌లోకి తీసుకురావడం వల్ల విద్యార్థులకు మేలు జరుగుతోంది. బాలికల్లో చదువుపై ఆసక్తి ఎక్కువగా ఉంది. గతంలో పదో తరగతి మించి పైతరగతులను చదివించేందుకు ఇష్ట పడేవారు కాదు. కానీ, ఇప్పుడు మార్పు వచ్చింది. వారిలోనూ చదువుపై ఆసక్తి పెరగడం వల్ల పోటీ ప్రపంచంలో తామేమీ తీసిపోమని పోటీ పడి చదవుతున్నారు. ఆర్థిక ఇబ్బందులు చదవుకు అడ్డం కాకూడదన్నది ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆలోచన. ఆయన ఆలోచనలకు తగ్గట్టు జిల్లాలో బాలికల్లో అక్షరాస్యతా శాతం పెరుగుతోంది. డ్రాపౌట్స్ కూడా తగ్గుతున్నారు. మరో వైపు చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధిని సాధించడం ద్వారా ఉపాధి అవకాశాలు పొందడానికి తోడ్పడుతుంది.

రోణంకి జయప్రకాష్, సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసి

ఎడ్యుకేషనల్ హబ్‌గా తొగరాం

ప్రజాశక్తి- ఆమదాలవలస

శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమదాలవలస నియోజకవర్గంలోని ఆయన స్వగ్రామం తొగరాం గ్రామాన్ని ఎడ్యుకేషనల్ హబ్‌గా తయారు చేశారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పవచ్చు. 2019 సాధారణ ఎన్నికల్లో గెలుపొంది స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తొగరాంలో అంచలంచెలుగా పలు విద్యా సంస్థలను తీసుకువచ్చి తన ప్రత్యేకతను చాటుకున్నారు. పలు వేదికలపై చెప్పినట్లుగానే కేజీ టు పీజీ వరకు విద్యాసంస్థలను తీసుకువచ్చి తొగరాంను ఎడ్యుకేషనల్ హబ్‌గా మారుస్తానని చెప్పినట్లుగానే ఒక్కో అడుగు ముందుకు వేస్తూ ఒకే ఆవరణలో విద్యాసంస్థలను ఏర్పాటు చేశారు. పాఠశాల స్థాయి నుంచి డిగ్రీ వరకు కావాల్సిన టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందిని నియమించారు. ఒకటి నుంచి రెండో తరగతి వరకు ప్రాథమిక పాఠశాలకు నాడు-నేడు ఫేజ్-2 కింద రూ.18.14 లక్షలతో భవనాలను ఆధునికీకరించారు. ఈ పాఠశాలలో 13 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను 1965లో ప్రారంభించారు. ప్రస్తుతం 294 మంది విద్యార్థులు ఇక్కడ విద్యను అభ్యసిస్తున్నారు. 18 మంది ఉపాధ్యాయులు, ఇద్దరు నాన్‌స్టాఫ్ ఉద్యోగులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. నాడు-నేడు ఫేజ్-2 కింద పాఠశాల ప్రహరీ, భవనాల ఆధునికీకరణకు రూ.1.01 కోట్లు మంజూరయ్యాయి. జూనియర్ కళాశాల 1984లో ప్రారంభించారు. నాడు-నేడు ఫేజ్-2 కింద రూ.69,73,904 లక్షలు నిధులు మంజూరయ్యాయి. ఎంపిసి, బైపిసి, హెచ్‌ఇసి, సిఇసి, ఒఎవస్ ఒకేషనల్ కోర్సును నిర్వహిస్తున్నారు. మొదటి సంవత్సరంలో వంద మంది, రెండో సంవత్సరంలో 88 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. కానీ రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేరు. పర్మినెంట్ అధ్యాపకులు ఆరుగురు, కాంట్రాక్టు లెక్చరర్స్ ఆరుగురు, మ్యాథ్స్ సబ్జెక్టుకు ఒక గెస్ట్ ఫ్యాకల్టీ, నాన్ టీచింగ్ స్టాఫ్ నలుగురు విధులు నిర్వహిస్తున్నారు. రూ.20 లక్షలతో ఈ మధ్యనే మరుగుదొడ్లను నిర్మించారు. కాంపౌండ్ వాల్‌కు రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయని, తొందరలోనే పనులను ప్రారంభిస్తామని ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ బి.గోవిందరావు తెలిపారు. డిగ్రీ కాలేజ్‌ను 2021-22లో ప్రారంభించారు. మేజర్ గ్రూపులో మ్యాథ్స్, సైన్స్, బికాం జనరల్, బిఎ పొలిటికల్ సైన్స్ గ్రూపులు ఉన్నాయి. మైనర్ గ్రూపులో కంప్యూటర్ అప్లికేషన్, కంప్యూటర్ సైన్స్, ఎకనామిక్స్,కెమిస్ట్రీ, అలాగే బిఎస్‌సిలో ఎంపిసిఎస్, ఎంపిఎస్, సిబిజెడ్ గ్రూపులు, బికాంలో సిఎ, బికాంలో జనరల్, బిఎలో ఇహెచ్‌పి గ్రూపులను నిర్వహిస్తున్నారు. 80 సీట్లకు గాను 69 మంది విద్యార్థులు ప్రవేశం పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సత్యనారాయణ తెలిపారు. అధ్యాపకులు 23 మంది ఉండాల్సి ఉన్నా... రెగ్యులర్ అధ్యాపకులు ఇద్దరు, కాంట్రాక్టు పద్ధతిలో ఆరుగురు, గెస్ట్ ఫ్యాకల్టీలు నలుగురు విధులను నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు విద్యను బోధించడానికి 13 తరగతి గదులు కావాల్సి ఉంది. కానీ, నాలుగు తరగతి గదిలే అందుబాటులో ఉన్నాయి. దానివల్ల ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. ఈ సమస్యను అధిగమించడానికి జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల విద్యార్థులకు విడతలవారీగా తరగతులు నిర్వహించేందుకు ప్రభుత్వానికి నివేదించామని అన్నారు. అనుమతులు రావాల్సి ఉందని తెలిపారు. ఇక్కడ విద్యను అభ్యసించేందుకు శ్రీకాకుళం రూరల్ మండలంలోని రాగోలు, వాకలవలస, బావాజీపేట, ఆమదాలవలస మండలంలోని జి.కె.వలస, నిమ్మతొర్లాడ, బొబ్బిలిపేట, కొత్తవలస తదితర గ్రామాల నుంచి విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు వస్తున్నారు. బలసలరేవు వంతెన పూర్తయితే సంతకవిటి మండలం నుంచి కూడా పెద్ద ఎత్తున విద్యార్థులు తరలి వస్తారనడంలో ఎటువంటి సందేహం లేదు. అలాగే 2021-22లో వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ఇక్కడ మంజూరైంది. ప్రభుత్వం 20 ఎకరాల స్థలం మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు స్థలం కేటాయించలేదు. 30 సీట్లకు గాను గత సంవత్సరం 26 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారని, ఈ విద్యా సంవత్సరానికి ఇప్పటి వరకు 17 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారని అన్నారు. ఈ నెల 5న నుంచి మూడో విడత కౌన్సెలింగ్ ఉందని, మరి కొంత మంది విద్యార్థులు ప్రవేశం పొందే అవకాశం ఉందని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల డాక్టర్ బి.శేఖర్ తెలిపారు. రోజూ ఆమదాలవలసలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతిగృహం నుంచి తొగరాంకు బస్సులో విద్యార్థులను తీసుకువెళ్లి అక్కడ తరగతి గదుల్లో విద్యను బోధించి మళ్లీ తిరిగి బస్సులో వసతిగృహానికి తీసుకొస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం విద్యార్థులకు ప్రాక్టికల్స్‌ను కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతానికి సరైన వసతి లేక పురుషులతోనే తరగతులు నిర్వహిస్తున్నామని, మహిళా విద్యార్థులు ప్రస్తుతానికి లేరని తెలిపారు. వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లమో కోర్సు రెండు సంవత్సరాల కాల వ్యవధి అని అన్నారు. ఈ కోర్సు పూర్తయిన తర్వాత అగ్రిసెట్ ఎంట్రెన్స్ రాసి అందులో అర్హత సాధిస్తే అగ్రికల్చరల్ బిఎస్‌సి కోర్సును పూర్తి చేయవచ్చునని తెలిపారు. పీజీ యూనివర్సిటీకీ అనుమతులు మంజూరయ్యాయని, త్వరలోనే తరగతులు ప్రారంభం కానున్నట్లు తెలుస్తుంది. ప్రైమరీ, సెకండరీ, వ్యవసాయ పాలిటెక్నిక్ డిప్లమో కళాశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, పీజీ యూనివర్సిటీతో విద్య విద్యార్థులకు ఒకే చోట దొరుకుతుందని పలువురు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కళాశాల క్రీడా మైదానం

ప్రాథమిక పాఠశాల

ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆట పరికరాలు

డిగ్రీ కళాశాల తరగతి గదులు

వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల

ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఉపకరణాలతో బోధన

- బట్టీ విధానికి స్వస్తి
- సృజనాత్మక బోధనకు ప్రాధాన్యం

కుర్మాన అరుణకుమారి చెప్పే ప్రతి పాఠమూ బొమ్మలు రూపంలోనే ప్రత్యక్షమవుతుంది. బట్టీవిధానంలో విద్యార్థులు మనోఫలకంలో చదివింది పెద్దగా గుర్తుండదని అదే పాఠాలు, నృత్యాలు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ సహకారంతో అభినయం, నాటకీకరణ, వర్కింగ్ మోడల్స్ ద్వారా చేస్తే హృదయంలో ఆకట్టుకుంటుందని ఆచరణలో నిరూపించారు. పనికిరాని వస్తువులతో చక్కటి బోధనోపకరణాలు తయారు చేయడంతో పాటుగా వాటికి సృజనాత్మకత జోడిస్తే కొత్త ఆలోచనలు సరికొత్త ఆవిష్కరణ వెలుగులోకి వస్తాయని ఆమె రుజువు చేశారు. ప్రపంచం, సమాజం, కుటుంబం, ప్రకృతి జీవనం, జీవన వైవిధ్యం, జిల్లా ఏ అంశాన్నీ వాటి గురించి తెలియజేసే సజీవ చిత్రం ఆచరణాత్మకంగా పాఠాలు చెబుతారు. వర్ణమాల మొదలు ఆంగ్ల వ్యాకరణం, గణిత ప్రక్రియ, మానవ శరీరం భాగాలు, పర్యావరణం, రాజధానుల గురించి అంటే అనేక అంశాలలో ఆమె బోధనోపకరణాలు రూపొందించారు. వాటి ద్వారా విద్యార్థులు నైపుణ్య అభివృద్ధి సాధించేలా కృషి చేస్తున్నారు.

తయారు చేసిన బోధనకరణాలు చూపిస్తున్న హెచ్ఎం అరుణకుమారి, ఉపాధ్యాయులు

> పుస్తకంలో ఉన్నది ఉన్నట్లుగా బోధించడం ఒక పద్ధతి. ఆ పాఠశాలలో ఉన్న పాత్రలను తర్వాత గదిలో ఆవిష్కరించి అందులో విద్యార్థులు భాగస్వామి చేయడం ద్వారా బోధించడం మరో పద్ధతి. వినడం కన్నా చేయడం ద్వారా మనం ఎక్కువగా గుర్తు పెట్టుకోవచ్చు అన్నది. ఈ రెండు తర్వాత ప్రేరణ అలాంటి పద్ధతిలో పిల్లలకు విలక్షణ శైలిలో విద్యాబోధన చేస్తున్నారు మండలం అద్దోనంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు కె.అరుణకుమారి. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు.
>
> – ప్రజాశక్తి, జి.సిగడాం

అన్నయ్యను ఆదర్శంగా తీసుకుని...

నిర్మల, జాన్ దంపతులకి 1981 రాజాం పట్టణంలో అరుణకుమారి జన్మించారు. అరుణ కుమారి తండ్రి వంబరవల్లి డైట్ కళాశాలలో అటెండర్‌గా పనిచేస్తూ పిల్లలను చదివించి తమ కుమారుడు, కుమార్తెనిద్దరినీ ఉపాధ్యాయ వత్తిలోనికి చేర్పించారు. అన్నయ్యను ఆదర్శంగా తీసుకొని అరుణకుమారి 2004లో ఉపాధ్యాయ వృత్తిలో చేరి మొదటిగా రాజాంలో మూడు నెలలు, పొందూరు మండలం తండ్యంలో ఆరేళ్ళ, తరువాత జి.సిగడాం మండలం డిపిఇపిలో కొన్నాళ్లు పనిచేశారు. ఇప్పుడు మండలంలో అద్దోనంపేట ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈమె విధుల్లో చేరినప్పటి నుంచి పిల్లలకు కృత్యాదారు బోధనా పద్ధతిని మాత్రమే ఆచరించేవారు.

ఉపాధ్యాయ వృత్తిలో విజయాలు

అరుణ్ కుమార్ 2021లో ఉమ్మడి తెలుగు రాష్ట్రంలోనే గ్రామీణ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా నిలిచి మనం – మన ఊరు బడి అనే అవార్డును గ్రహించారు. సావిత్రిబాపూలే ఎక్సలెన్స్ అవార్డును 2022 కైవసం చేసుకున్నారు. అలాగే కిందటి ఏడాది ఎపిజె అబ్దుల్ కలాం అవార్డును గుంటూరులో పొందారు. ఇండియన్ గ్లోరీ అవార్డునీ 2022 పొందారు. అలాగే అరుణకుమారి ఎన్నో విజయాలు ఉపాధ్యాయ వృత్తి లో సాధించారు. అలాగే ఆమె టిఎల్ఎం తయారీలో ఎక్కువగా చేస్తున్నందు వల్ల మ్యాజిక్ బుక్స్ ఆఫ్ రికార్డ్స్ హానరరీ డాక్టరేట్ ఢిల్లీలో ఇవ్వడం జరిగింది. రాష్ట్రస్థాయి ఎస్ఆర్‌జి ట్రైనీగా ఎన్నోసార్లు పాల్గొన్నారు. ఇలా చెప్పుకుంటే పోతే మండల, జిల్లాస్థాయిలోనూ ఎన్నో అవార్డులను తన సొంతం చేసుకున్నారు.

బొమ్మల వల్ల పిల్లల్లో ఆసక్తి

విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడానికి విద్యార్థుల చేత చిత్రలేఖనం, పుస్తక పఠనం, పుస్తక సమీక్షలు చేయిస్తున్నాం. సీతా కోకచిలుక ఆకారంలో లైబ్రరీ పుస్తకాలను ఏర్పాటు చేశాం. ఆర్ట్ ఎగ్జిబిషన్, పుస్తక ప్రదర్శన నిర్వహించాం. టిఎల్ఎం కార్నర్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఆకర్షణీయమైన బోధనోపకరణాలు ఏర్పాటు చేశాం. నో కాస్ట్ బోధనోపకరణాలు తయారు చేయడం నా ప్రత్యేకత. ఎస్‌సిఆర్‌టి ఆధ్వర్యాన ఆన్‌లైన్ వీడియో క్లాసులు పొందుపరుస్తున్నాను.

– కూర్మాన అరుణకుమారి, ప్రధానోపాధ్యాయులు, అద్దోనంపేట

బోధనోపకరణాల ద్వారా పాఠాలు బోధిస్తున్న అరుణకుమారి

పిల్లల తగువులు – పెద్దల తీర్పులు

పది మంది పిల్లలు ఒకచోట చేరితే చాలు నిరంతరం వాదు లాడుకొంటూనో, తగువులాడుకొంటూనే ఉంటారు. కొన్నిసార్లు కొట్లాటలూ ఉంటాయి. పెద్దల మాదిరే పిల్లల మధ్య రాయ బారాలు, రాజీలు ఉంటాయి. కొన్ని నిబంధనలు, ఒప్పందాలు ఉంటాయి. పిల్లల్లో కొందరు మధ్యవర్తులుగా మారిపోతారు. అంతర్గతంగా పిల్లల సమాజానికి కొన్ని ప్రత్యేక చట్టాలు ఉంటాయి. నియమాలు ఉంటాయి. ఇందులో మొదటి నియమం తమ తగువులు పెద్దల వరకు పోగూడదు. తమలో తామే పరిష్కారం చేసుకోవాలి. నియమం దాటిన వారిని పిల్లలు తమ సమాజం నుండి వెలివేస్తారు.

పిల్లలు హాయిగా ఆడుకోకుండా ఎందుకు తగువులాడు కొంటారు? కొట్లాడుకొంటారు? అని పెద్దలు పిల్లలపై విసుక్కుం టారు. కోప్పడతారు. కానీ వీటి ద్వారానే భవిష్యత్తుకు కావాలసిన అనేక సంగతులు బాల్యంలో నేర్చుకొంటారు. భావిజీవిత సమరానికి కావాల్సిన ఆయుధాలను, యుద్ధనీతులను సమ కూర్చుకొంటారు.

తర్కించడం, వాదించడం, న్యాయాన్యాయాలు నిగ్గుతేల్చడం, న్యాయం ఉన్న పక్షాన్ని సమర్థించడం, తమ వైపు తప్పును ఒప్పు కోవడం, ఎదుటివారి తప్పును క్షమించడం, పక్షపాతం లేకుండా తీర్పు చెప్పడం, మధ్యవర్తిగా, న్యాయమూర్తిగా వ్యవహరించడం, ఓటమిని, అవమానాన్ని సహించడం, వ్యూహప్రతివ్యూహాలు పన్నడం, ఎదుటివాడు బలవంతుడైనప్పుడు ఎలా మెలాగాలి? బలహీనుడితో ఎలా వ్యవహరించాలి? ఆ కొట్లాటలో తన స్థానం ఏమిటి? తన బలం ఎంత? బలహీనతలు ఏమిటి? స్నేహం, శత్రుత్వం, ఐకమత్యం–యుద్ధం, శాంతి వీటిలో దేని ప్రయోజనం ఎంత? నష్టమెంత? ఇలా భావి జీవితానికి కావలసిన కొన్ని స్వంత అనుభవాలను, పాఠాలను సిద్ధం చేసుకొంటారు. మార్పులకు ప్రధాన చోదకశక్తి సంఘర్షణలే! అవి రకరకాలుగా ఉండవచ్చు. మానసిక, భౌతిక సంఘర్షణలతో పాటు పాతకొత్తల సంఘర్షణలు ఉంటాయి.

తగువుల స్వభావం వయస్సునుబట్టి మారిపోతుంటుంది. 11 సం॥లలోపు పిల్లలు స్వేచ్ఛతో ఉంటారు. జట్టుతో కలిసి మమేకమై ఉండలేరు. మరీ చిన్న పిల్లల తగువులు తమ స్వంత వస్తువుల గురించి, ఎక్కువగా ఉంటాయి. దుందుడుకుగా ఉంటారు. 12 సం॥ల నుండి మార్పు కనబడుతుంది. తంటాలు చెప్పడం తగ్గి పోతుంది. ఆటల్లో, చదువుల్లో స్పర్ధ మొదలవుతుంది. దాపరికం ఎక్కువవుతుంది. జట్టులో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతారు. హీరోయిజం చూపించడానికి, హీరోయిజాన్ని ఆరాధించడానికి ప్రయత్నిస్తారు. అభిరుచులు, ఇష్టాయిష్టాల గురించిన తగువులు ఎక్కువ అవుతాయి. నాయకుడిగా రూపొందడమో, సరైన నాయకుడికి అనుచరుడిగా మారిపోవడమో జరుగుతుంది. లేదా అన్నిటిని అందరిని పరిశీలించే పరిశీలకుడిగా మారిపోతాడు.

ఈ తగువుల్లో పెద్దల పాత్ర ఎలా ఉండాలో జాగ్రత్తగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. శృతిమించనంత వరకు పెద్దలు జోక్యం చేసుకోకూడదు. పెద్దల జోక్యంతో చాలా నష్టం జరుగుతుంది. తగువు యొక్క స్వభావం మారిపోవడమో, మరింత సంక్లిష్టంగా మారిపోవడమో జరుగుతుంది.

కొన్నిసార్లు పిల్లల్లో రెండు జట్లు కలిసి న్యాయం చెప్పమని టీచర్ల దగ్గరకో, తల్లిదండ్రుల దగ్గరకో వస్తారు.

దీ ని

అవకాశంగా తీసుకొని తానో న్యాయమూర్తి అయినట్లు నిజం ఏమిటో తెలుసుకొని తప్పున్నవారిని శిక్షించడానికి పూనుకోకూడదు. ఓపిగ్గా విషయం వినడమే ఇక్కడ ప్రధానం. పిల్లలు, విషయం మొత్తం చెప్పడం పూర్తికాగానే కొన్ని తగువులకు పరిష్కారం వాళ్ళే చెప్పుకొంటారు. చాలా తగువులు అపార్థాల వల్ల, తర్కరహిత వాదనల వల్ల వస్తాయి. పిల్లలు మనం వేసే ప్రశ్నల ద్వారా సరైన దారిలోకి వస్తారు. లోపం ఎక్కడ ఉందో మన ప్రశ్నల్లోనే పిల్లలకు సమాధానాలు దొరుకుతాయి. పరిష్కారాలు లభిస్తాయి. కాబట్టి పెద్దవాళ్ళుగాని, టీచర్లుగాని పరిష్కారం వైపు పిల్లలను ఆలోచింపచేసే ప్రశ్నలు ఎలా వేయాలో నేర్చుకోవాలి. ఈ ప్రశ్నించే జ్ఞానం పిల్లలతో సన్నిహితంగా ఉండటం ద్వారాను, పిల్లల ప్రపంచం యొక్క చట్టాలు తెలిసి ఉండడం ద్వారా మాత్రమే తెలుస్తుంది.

మొదటిది పిల్లలు ఎదుటివారిపై ఫిర్యాదు చేయడంలో ప్రధాన ఉద్దేశ్యం అవలవారిని శిక్షించాలని కాదు. తమ మీద సానుభూతి చూపాలని, తమను తమ మాటలను వినమని అర్థం. తగువును మరింత పెద్దది చేసి ఎదుటివారిని శిక్షించడం వారికి ఏ మాత్రం ఇష్టం ఉండదు.

ఎదుటివారిని శిక్షిస్తారని తెలిస్తే ప్లేటు ఫిరాయించేస్తారుకూడా! సాధారణంగా పిల్లలకు వ్యతిరేకంగా వారిలో వారు సాక్ష్యాలు చెప్పడానికి ఇష్టపడరు.

పరిస్థితిని బట్టి విచారించాలి. కొన్నిసార్లు తప్పుచేసినవారిని బాధితుల పరోక్షంలో విచారించి హెచ్చరించాల్సి రావచ్చు. శిక్ష కఠినంగా ఉంటే ఫిర్యాదు చేసిన పక్షంపై మరింత శతృత్వం పెంచుకొనే అవకాశం ఉంది. కొన్నిసార్లు ద్వేషం, పగ, అసూయ, కులం, మతం, వర్గం వంటివి తగువుకు మూలకారణం కావచ్చు. ఇలాంటి సందర్భాలలో కౌన్సిలింగ్ చాలా అవసరం. కోపం, అసూయ, పగ వంటివి అవతలివారికంటే తమనే దహిస్తాయని, శాంతి కరువవుతుందని వివరించాలి. రాజీ చేయడం, సానుకూల దృక్పథంలో ఉండడం నేర్పాలి.

వ్యక్తి జీవితానికి గాని, సామాజిక జీవితానికి గాని భంగం కల్గించే భావజాలం అన్ని ఆనందాలను తుడిచిపెట్టేస్తుంది. ఈ విషయంలో ముందుగా టీచర్లు విశాల దృక్పథంతో ఉండాలి.

పిల్లల మధ్య తగువులు విచారించేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

డా॥ కుర్మాన అరుణకుమారి
ఎస్.జి.టి ఉపాధ్యాయురాలు
ఎంపిపి స్కూల్, అద్దానం పేట, జి.సిగడాం మండలం, శ్రీకాకుళం జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

మా స్కూల్ మాస్టర్ జి. లక్ష్మణరావు గారికి,
రాష్ట్ర స్థాయిలో
ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు
హార్దిక శుభాకాంక్షలు.

గొల్లపల్లి లక్ష్మణరావు
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత-2023,
భౌతిక శాస్త్ర సహాయకులు, జెడ్.పిస్కూల్, గోవిందపురం

కె.హరిబాబు, హెచ్.ఎం, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది,
ZPH School గోవిందపురం, వజ్రపుకొత్తూరు మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

వజ్రపుకొత్తూరు మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఎ.వి. మురళీకృష్ణ
ప్రధానోపాధ్యాయులు
MUNCIPAL CORPORATION HIGH SCHOOL
Balaga, Srikakulam

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు,
తోటి ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు,
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

పైల నారాయణ రావు
కరస్పాండెంట్, సెల్ : 9666687732

MOTHER TERESA HIGH SCHOOL
LKG to X Class (English Medium)
Indiragandhi Jn. Tekkali

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు..
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

పి జానకి రామయ్య
హెచ్. ఎం.

ఆర్. అన్నాజీ | టి. వెంకటరమణ | బి. చక్రవర్తి
కె. లక్ష్మణరావు | పి. అరుణ శ్రీ | పి. వెంకటరమణ | ఎం. నిర్మల
వి. రామారావు | పి. జయమ్మ

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమర్రిపాడు. సంతబొమ్మాళి మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఎం. భాను ప్రకాష్, హెచ్.ఎం
ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నౌపడ, సంతబొమ్మాళి మండలం
మరియు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది

ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు, తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు

బి. వరలక్ష్మి
హెచ్.ఎం
ఎం.పి.యు.పి. స్కూల్, కవిటి.

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

ఆర్. శ్రీనివాసరావు
MA., M.Sc, B.Ed
ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల,
పెద్దమురహరిపురం, వజ్రపుకొత్తూరు మండలం.

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

బుడుమూరు ఈశ్వరరావు
ప్రధానోపాధ్యాయులు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
వెదుళ్లవలస, ఆమదాలవలస మండలం.

ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ
శుభాకాంక్షలు

జిల్లా పరిషత్
ఉన్నత పాఠశాల
వంజంగి,
ఆమదాలవలస మండలం.

మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత
పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు
మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

బళ్ల చిట్టిబాబు
యు.టి.ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్,
స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్
ZPH స్కూల్, పాతపుంపేట,
వజ్రపుకొత్తూరు మండలం

మెట్ట. మోహన్‌రావు
మండల యు.టి.ఎఫ్ వ్యవస్థాపక సభ్యులు
స్కూల్ అసిస్టెంట్ సోషల్
ZPH స్కూల్, పాతపుంపేట,
వజ్రపుకొత్తూరు మండలం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సోంపేట మండలంలో ప్రాథమిక పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల,
ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

ఎ. అనంత – హెచ్.ఎం ఎఫ్.ఎ.సి ఉపాధ్యాయులు
ఎస్. నాగభూషణ్ – స్కూల్ అసిస్టెంట్ (సోషల్)
పి. శ్రీనివాసరావు – స్కూల్ అసిస్టెంట్ (బయోలాజికల్ సైన్స్)
డి. దుర్గా ప్రసాద్ – స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)
పి.లక్ష్మి నారాయణ – స్కూల్ అసిస్టెంట్ (హిందీ)
కె. సన్యాసి – స్కూల్ అసిస్టెంట్ (గణితం)
ఎం. విశ్వనాథం – స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్)
సిహెచ్. శ్యామల – జూనియర్ అసిస్టెంట్
కె. నాగ భూషణరావు – రికార్డ్ అసిస్టెంట్

ZPH స్కూల్, ఎర్ర ముక్కాం, సోంపేట మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

సోంపేట మండలంలో ప్రాథమిక పాఠశాల,
ప్రాథమికోన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలల
ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ
దినోత్సవ శుభాకాంక్షలు

యాగాటి చిన్నం నాయుడు
MA., B.Ed, ప్రధానోపాధ్యాయులు
ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది మరియు తల్లిదండ్రుల కమిటీ
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కాశీబుగ్గ, పలాస మండలం.

ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
అధ్యాపకులకు,
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

డా॥ లంక అన్నా శ్యామ్యూల్
ప్రిన్సిపాల్,
ఏ.పి. మోడల్ స్కూల్, జి.సిగడాం.

ఉపాధ్యాయ మిత్రులకు,
శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

ఎ. గోవిందరావు
M.A., B.L.I.Sc., B.Ed
గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల,కొత్తూరు.
మరియు ఉపాధ్యాయులు, సిబ్బంది.

ఉపాధ్యాయ మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
తోటి ఉపాధ్యాయులకు
ఉపాధ్యాయ దినోత్సవ
శుభాకాంక్షలు

బేరి అప్పారావు
తెలుగు ఉపాధ్యాయులు,
ఉన్నత పాఠశాల, కాశీబుగ్గ.

తెంబూరి రమ
హిందీ ఉపాధ్యాయురాలు,
యూపి స్కూల్,ఈదురపల్లి,
పలాస మండలం.

కుమారుడు : బేరి అవినాష్, ఎఇఇ,
పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ

కోడలు : డొంక అపర్ణశ్రీ,
ఎఈఈ, టిడ్కో, శ్రీకాకుళం

మనవడు : జున్ను

కుమార్తె : బేరి మంజూష,
మనవడు : జాయ్